సెప్టెంబర్ 2006



Rs. 13 /-

చందమామ

60 సంవత్సరాలుగా విజ్ఞాన వినోదాలు విరజిమ్ముతూన్న విశిష్ట పత్రిక!

TEST YOUR IQ

- What was the original name of the Madras Observatory? Where was it shifted to in 1899?
- Which is the Bird of Peace-the dove or the pigeon?
- What is Lady's Slipper, if it is not any footwear?
- The state of Michigan in the USA has its own state bird. Which is it?
- Who qualifies to become the Prime Minister of India?
- The guava and rose apple belong to one family of fruits. Which is another member of that family?
- What prompted the British East India Company to consider annexing Jhansi in the 1850s?
- When does the countries of the world observe International Day of Peace?

If you feel you are stumped, don't worry, you'll get all the answers in Junior Chandamama September 2006 issue. Go, grab a copy!



Junior
CHANDAMAMA

THE ONE-STOP COMPLETE FUN AND ACTIVITY MAGAZINE

NOW AVAILABLE AT YOUR NEAREST NEWS STAND FOR RS.15 PER COPY

PAY ONLY RS.150 FOR ANNUAL SUBSCRIPTION AND SAVE RS.30

For Further Details write to :
CHANDAMAMA INDIA LTD.,
82, Defence Officer's Colony,
Ekkatuthangal, Chennai - 600 097.

NOW AVAILABLE AT ALL LEADING BOOK SHOPS




Hiya! What has hit the animal world?

Listen hard and look keenly.

Do you hear the jingle of the jungle?



JUNGLE JINGLES



Each book priced Rs.35/- only

A set of five story books with the whackiest and most interesting collection of animal stories ever written – for Rs.175/- only



CHANDAMAMA   Popular prakashan

FOR FURTHER ENQUIRIES CONTACT :
CHANDAMAMA INDIA LTD., 82, DEFENCE OFFICERS COLONY, CHENNAI - 600 097.



చందమామ సంపుటి: 59 సెప్టెంబర్ 2006 సంచిక:9



ఈ నెల విశేషాలు





ఇద్దరు సౌందర్యవతులు (బే.క) ...19

ఏదీలేని అన్నీకలిగిన యోగి! ...26





దొంగ సన్యాసి! ...40

రామాయణం (అయోధ్యాకాండ-4) ...49

ఈ సంచికలో...

* పాఠకుల లేఖలు ...06
* చంద్రం దైవభక్తి ...07
* ఆవు-దూడ ...11
* రాకాసిలోయ - 13 ...13
* చందమామ కబుర్లు ...25
* పాములుపట్టే రాజు ...29
* చందమామ క్విజ్ - 8 ...33
* సాహితీ కదంబం ...34
* భారత దర్శిని ...36
* సుందరం కోరిక ...37
* ఆశాపాతకుడు ...46
* రాజకుమార్తెలు ...55
* అజేయుడు గరుడుడు!-8 ...59
* మన సాంస్కృతిక ఉత్సవాలు : తార్నితార్సంత-పండుగ ...63
* విజ్ఞానం ... వినోదం ... వికాసం 64
* ఫోటో వ్యాఖ్యల పోటీ ...66

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of
Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిలు ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900

ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ.150.00

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ 'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.

For booking space in this magazine please contact:
CHENNAI Shivaji : Ph : 044-22313637 / 22347399
Fax: 044-22312447, Mobile : 9841277347
email : advertisements @chandamama.org
DELHI : OBEROI MEDIA SERVICES, Telefax (011) 22424184
Mobile : 98100-72961, email : oberoi@chandamama.org

© The stories, articles and designs contained in this issue are the exclusive property of the Publishers. Copying or adapting them in any manner/ medium will be dealt with according to law.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

ప్రకృతి వ్యతిరేక ఉగ్రవాదం

అపూ యు క ప్రిజలేకాదు ; ప్రిక తి కూడా ఉగ్రవాదం తాకిడికి విలవిలలాడు తోంది. ప్రిక తిపేృదాడి జరుపుతూన్న ఉగ్రవాదులు ఎవరో కాదు; మనుషులమైన మనమే. ప్రపంచం వివిధ ప్రాంతాలలో గత వందరోజుల్లో జరిగిన వాటిని ఒక్కసారి గు ర్తు చేసు కు ందాం: ఇండొనేసీయూ లోరెండు భూకంపాలు, ఆ తరవాత సునామీ; ఉత్తర భారతదేశంలో విపరీత మైన భారీ వర్షాలు; వరదలు. చీనాలో వెల్లువలు. కాలిఫోర్నియా వంటి ప్రాంతాలలో ఉన్నట్టుండి పేరిగిన ఉష్ణాగ్రతలు . ప్రాణికోటి మీద ప్రకృతి ఎందుకిలా కన్నెర్ర చేస్తోంది?

వాతావరణంలో ఇలాంటి పూ ర్పుల పిర్యవసానాల గు రించి, కొంత కాలంగానే వు వు షు లు ఆలోచించడం మొదలు పేట్టారు . భూ వి చు ట్టూ ఉన్న ఓజోన పొర, సూ ర్యుడి ను ంచి వెలువడే నీలలోహిత కిరణాలను ంచి పేద్ద గొడు గు లా భూ వు ని కాపాడు తు న్నదని వు నకందరికీ తెలుసు. ఓజోన్ పొర దెబ్బతిన్నట్టయితే, సూర్యుడి నీలలోహిత కిరణాలు భూ వి ఉపిరితలాన్ని చేరి పిర్యావరణానికి హాని కలిగిస్తుంది. ప్రాణికోటి ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. ఓజోన పొర పిలచబడినట్టయితే పిర్యావరణంలో వేడి పేరిగి, సివు తౌల్యాన్ని దెబ్బతీస్తుంది.

ఇటీవల ప్రిక తికి జరు గు తూ న్న హాని రోజురోజుకూ ఎక్కువవుతోంది. అందు కే, ఐక్యరాజ్య సివు తి సేప్టేంబర్ 16వ తేదీన ఓజోన పిరిర˘ణ దినోత్సవం జరు పుకోవాలని నిర్ణయు ంచింది. భూమి మీద ఆరోగ్యకరమైన జీవితం, ఓజోన్ పొర మీద ఆధారపడి ఉన్నది. అందు వల్ల ప్రిక తి వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సావు రస్య సిహి జీవన విధానాన్ని అలవరచు కోవాలి.

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



పాఠకుల లేఖలు

చందమామను 50 ఏళ్ళుగా చదువుతున్న పాఠకులలో నేనొకడిని. ఇప్పుడు నాకు 62 ఏళ్ళు దాటేయి. చదువుతూ ఉంటే కొందరు వచ్చి ఏమిటి చందమామ చదువుతున్నారా? అని ఆశ్చర్యంతో అడుగుతారు. దానికి నా జవాబు, ఇన్నేళ్ళొచ్చినా అందులో చెప్పే పరిజ్ఞానం ఇంకారాలేదని. అందుకోసమే చదువుతున్నానని, ఆ కథలలో చెప్పే నీతి ఈ జన్మకు కాదు కదా? ఇంకెన్ని జన్మలెత్తితే వస్తుందో అని ఓ ఆదుర్దా! ఏమిటో ఈ మనిషి ఏం చెప్పినా విడ్డూరంగా ఉంటుంది అనుకుంటూ వాళ్ళు వెళ్ళిపోవడం, అప్పుడప్పుడు జరిగే తంతు. దీంట్లో ఒక ఆనందకర విషయం ఉంది. కుటుంబంలో నేనే కాదు; నా పిల్లలు 35 33 ఏళ్ళ వాళ్ళు కూడా చదువుతూ, మనవలు, మనవరాళ్ళను కూడా చదివించే ఉత్సాహం చూపడం నాకు చాలా ఆనందం కల్గించే విషయం. భగవంతుణ్ణి కోరేది, తెలుగు బాలలు పెద్దలు అందరూ చదవాలని, ఆ మాటకొస్తే భారతీయులు అందరూ చదవాలని, మన సంప్రదాయం ఏమిటో ఒంటపట్టించుకునే ప్రయత్నం చేయాలని. చందమామ, ఆకాశంలోని చందమామ లాగా చల్లగా, తీయగా, నిరంతరం వర్ధిల్లాలని.

– డా. చెన్నమనేని హన్మంతరావు, కరీంనగరం

అరవై వసంతాలకు చేరువ అవుతున్న "చందమామ" జీవితము రంగుల శోభితము. సరళభాషితో భారతీయ సంస్కృతీవైభవము తెలియచేయుచు నిరంతరం చూడాలనే, అతి చక్కని బొమ్మల వైభవముతో, ఆనాటి పౌరాణిక, జానపద యుగంలోనికి పొల్లునట్లు సంభ్రమాశ్చర్యాలతో ఆబాలగోపాలమును అలరిస్తుంది. 60వ సంవత్సము లేకాకుండా, ఆచంద్రార్కము, తెలుగు బ్రతికున్నంతవరకు, "రామం" బ్రతికున్నంతవరకు హిమము ఈ లోకంలో ఉన్నట్లుగా, చందమామ జీవించాలి. వయసు భేదము లేకుండా మమ్ములను, ఆనందింప జేయాలి. రాజుల కథలు, జానపద కథలు, ఫొటో వ్యాఖ్యల పోటీలు, పిల్లలకు పనికి వచ్చే అనేక శీర్షికలు బాగుంటున్నాయి.

ప్రతి నెల మొదటి వారంలో ఏ పత్రిక కొన్నా చందమామ చదివిన తరవాతే అన్నీ. జూలై ముఖచిత్రం గమనించ తగినదిగామాది. పిల్లల ప్రత్యేక సంచికకు ఎదురు చూస్తూ ఉంటాము.

– వాస్తు రామచంద్ర, నెల్లూరు



చంద్రం దైవభక్తి


చంద్రానికి చిన్నప్పటినుంచీ పౌరుషం ఎక్కువ. పెద్దవాళ్ళయినా సరే చిన్న మాటంటే పడడు. అందుకెవరూ తప్పు పట్టడం లేదంటే కారణం అతడి దైవభక్తి.

చంద్రం ప్రతిరోజూ గుడికి వెళతాడు. పెద్దలను అడిగి పదేపదే దేవుడి కథలు చెప్పించుకునే అతడికి తన ఈడు వారితో ఆటలకంటే కూడా దైవకార్యాల మీదే ఎక్కువ ఆసక్తి. ఊళ్ళో జరిగే పురాణ శ్రవణాలూ, హరి కథలూ శ్రద్ధగా వింటాడు. తీరిక సమయంలో గీతాపారాయణం చేస్తాడు. అలాగని చదువు మీదా అశ్రద్ధ చేయకుండా పద్దెనిమిదేళ్ళ వయసుకే విద్యాభ్యాసం పూర్తి చేశాడు.

చిన్నప్పుడైతే చంద్రం దైవభక్తిని ఇంటా బయటా అందరూ మెచ్చేవారు. కానీ, పెద్దవాడై చదువు పూర్తయ్యాక కూడా అతడి దైవభక్తి మరీ మూఢభక్తిగా మారడంతో పెద్దలకు ఇబ్బందిగా తయారైంది. తెల్లవారగానే తను పూజాపురస్కారాలలో మునిగి పోవడమే గాక, ఈరోజు నైవేద్యానికి చక్కెర పొంగలి పెట్టాలి, రేమిటద్భోజనం, ఎల్లుండి ఎండ్రు ద్రా అంటూ ఇంట్లో వారందరినీ ఎల్లవేళలా విసిగించేవాడు.

అప్పటికే అతడి తాత, బామ్మ బాగా ముసలివారై పొల్లు పై ర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా వయసు మీద పడి విశ్రాంతి కోరుకుంటున్నారు. చంద్రం కంటే రెండేళ్ళు పెద్దవాడైన అన్న సూర్యం, తానొక్కడే అటు పొలం పనులూ, ఇటు ఇంటి పనులూ అన్నీ చేస్తున్నాడు. చంద్రం మాత్రం ఎవరేమని చెప్పినా తన దైవకార్యాలకు అంతరాయమని విసుక్కునేవాడు. ఒకరోజున చంద్రం తండ్రి, ఈ విషయాన్ని మిగతా వారితో దిగులుగా ప్రస్తావించినప్పుడు, "చంద్రానికి పౌరుషం ఎక్కువ. మాట పడడు. వాడిపనీ, నాపనీ చేసువాణ్ణి నేనుండగా మీరు కలవర పడనవసరం లేదు," అంటూ సూర్యం తమ్ముడికి వత్తాసు పలికాడు.

జొన్నలగడ్డ రామలక్ష్మి



కొన్నాళ్ళకు అన్న సూర్యానికి ఛాయ అనే అమ్మాయితో పెళ్ళయింది. కాపురానికి వచ్చిన కొత్తలో ఛాయ చంద్రంతో కొన్నాళ్ళు సర్దుకుపోయింది. అయితే, బాధ్యత పట్టని పద్ధతి నచ్చక, క్రమంగా అతనికి ఇంటి పనులు చెప్పడం మొదలు పెట్టింది. చంద్రం చెయ్యనంటే అతణ్ణి దెబ్బలాడేది. చంద్రం అన్నకు ఫిర్యాదు చేశాడు. "రోజంతా కష్టపడే నీ వదిన చికాకులో ఓమాటన్నా పట్టించుకోకు. వేళకు భోంచేసి నీ దైవకార్యాలు చూసుకో," అన్నాడు సూర్యం తేలిగ్గా నవ్వేస్తూ. అన్న తనను పట్టించుకోవడం లేదని, చంద్రం పెద్దలతో చెప్పుకున్నాడు. వాళ్ళు కూడా, "రోజంతా కష్టపడే నీ అన్నావదినలు చికాకుతో ఓమాటన్నా పట్టించుకోకు," అని అన్నారు.

"నేను పౌరుషం కలవాణ్ణి. పైగా దైవ భక్తుణ్ణి. అందువల్ల ఎవరు గాని నన్నేమీ అనడానికి వీల్లేదని వదినకు చెప్పండి," అన్నాడు చంద్రం. ఇది తెలిసిన ఛాయ చంద్రాన్ని పిలిచి, "ఒంట్లో ఓపిక ఉన్నంత కాలం నీ తాత, తండ్రి కాయకష్టం చేసి పెద్దలిచ్చిన ఆస్తిని పెంచారే తప్ప, కూర్చుని తినలేదు. ఇప్పుడు నీ అన్న కూడా ఈ ఆస్తిని నిలబెట్టడానికి ఎంతో శ్రమ పడుతున్నాడు. పౌరుషమంటే వాళ్ళది. అంతేకానీ, ఏ శ్రమా పడకుండా కూర్చుని తినడం పౌరుషమనిపించుకోదని తెలుసుకో," అన్నది.

"నేనేం ఊరికే కూర్చోలేదు. దైవచింతనతో నాకు తీరుబడి దొరకదు. ప్రహ్లాదుడి వంటి నన్ను హిరణ్యకశిపుడిలా వేధించకు. దేముడు నిన్ను శిక్షిస్తాడు," అని హెచ్చరించాడు చంద్రం.


"నేను నా భర్తనూ, అత్తమామలనూ, వారి తల్లిదండ్రులనూ రోజూ సేవచేస్తాను. అప్రయోజకుడివైన నీకు కూడా వండి పెడుతున్నాను. నన్ను దేవుడు మెచ్చుకుంటాడే తప్ప, శిక్షించడు. నువ్వు నిజంగా ప్రహ్లాదుడంతటివాడివైతే, దేవుణ్ణి ప్రార్థించి నన్ను శిక్షించేలా చెయ్యి. నాకు శిక్షపడితే, ఆ తరవాత నేను నిన్ను పల్లెత్తు మాట అనను. లేకపోతే నువ్వు, నీ అన్నతో సమంగా ఇంటి బాధ్యతలు తీసుకోవాలి," అన్నది వదిన. ఇది సవాలుగా తీసుకున్న చంద్రం రోజూ గుడికి వెళ్ళినప్పుడల్లా, తన వదినను శిక్షించమని దేముణ్ణి ప్రార్థించసాగాడు. అయితే, వాడు కోరినది ఫలించలేదు.

ఛాయ, చంద్రం మధ్య జరిగిన గొడవను గురించి తెలుసుకున్న చంద్రం బామ్మ, తల్లి, "తల్లిలాంటి వదినకు శిక్షపడాలనుకునే పాడు బుద్ధి నీకు తగదు," అని మందలించారు.

"నన్ను దైవకార్యాలు చెయ్యనివ్వకుండా ఆపుతున్న మహాపాపి వదిన. పాపాత్ముడని తండ్రినే లెక్కచేయని ప్రహ్లాదుడు నా ఆదర్శం. ఆమె అంతం చూసేంతవరకు నేను దేవుణ్ణి ప్రార్థిస్తూనే ఉంటాను," అన్నాడు చంద్రం మొండిగా.

ఆ మాటలకు తాత, తండ్రి, అన్న, చంద్రం మీద మండిపడి, "వదినకు క్షమాపణ చెప్పు. లేదా, ఇల్లొదిలి వెళ్ళిపో," అన్నారు.

"ప్రహ్లాదుడికి తండ్రి ఒక్కడే శత్రువు. మా నాకు ఇంట్లోని వాళ్ళందరూ శత్రువులే. నేను ఇల్లొదిలి పోతున్నాను. మీరందరూ వచ్చి బ్రతిమాలేదాకా వెనక్కురాను," అని ఇల్లొదిలిపెట్టి ఊరి గుడిఆవరణలోకి వెళ్ళి కూర్చున్నాడు.



చంద్రం ఇంట్లో అలిగి వచ్చాడని గ్రహించిన గుడిపూజారి రామశాస్త్రి, అసలు విషయం అడిగి తెలుసుకుని, "నువ్వు తప్పు చేశావు. తల్లిదండ్రులు దైవ సమానులని నువ్వు వినలేదా? వాళ్ళ మీద అలిగితే దేవుడి మీద అలిగినట్టే. వెంటనే ఇంటికి వెళ్ళి మీవాళ్ళకు క్షమాపణ చెప్పుకో," అని హితవుపలికాడు.

"ఇప్పుడు నేను వెనక్కు వెళితే, అందరికీ దేవుడి మీద నమ్మకం పోతుంది. దేవుడు నా వదినను కఠినంగా శిక్షించి నా భక్తిని నిరూపించాలి. అంతవరకు నిరంతర దైవనామస్మరణ చేస్తూ, తులసీ తీర్థం మాత్రమే పుచ్చుకుంటూ నేను గుడిలోనే ఉంటాను," అన్నాడు చంద్రం పట్టుదలగా.

రామశాస్త్రి మరేమీ మాట్లాడలేకపోయాడు. చంద్రం అన్నపానాలు ముట్టుకోకుండా, పూజారి ఇచ్చే తులసీ తీర్థం మాత్రం పుచ్చుకుంటూ మూడు రోజులు ధ్యానంలో గడపడంతో బాగా నీరసపడిపోయాడు.

మూడోరోజు సాయంకాలం దైవధ్యానంలో కళ్ళుమూసుకుని కూర్చున్న చంద్రం మగత నిద్రలోకి జారుకున్నాడు. అప్పుడతనికి వైకుంఠంలోని బాలప్రహ్లాదుడు లీలగా కళ్ళ ముందు కదలాడాడు. "చూశావా నా దుస్థితి. ఆనాడు నీ దైవభక్తికి నీ తండ్రి హిరణ్యకశిపుడు ఒక్కడే అడ్డుగా నిలబడ్డాడు. నిన్ను ద్వేషించాడు. ఈనాడు మా ఇంట్లో వాళ్ళందరూ నా భక్తికి అంతరాయం కలిగిస్తున్నారు. నిన్ను ఆదర్శంగా తీసుకున్న నాకు, మా వదినను శిక్షించడానికి నువ్వే సాయపడాలి," అన్నాడు చంద్రం.

ప్రహ్లాదుడు మందహాసం చేస్తూ, "మిత్రమా, ఏమిటి నువ్వంటున్నది? నా తండ్రి నన్ను ద్వేషించాడా? కానే కాదు.

అవి తవెృన షిూత్రాబువ ను కనబరచాడు. ఆయు నద్వేషించిందల్లా తనశత్రువైన మహా విష్ణువును. శత్రు మాత్రుని ద్వేషిం కొద్దీ, శత్రువును శరణు జొచ్చిన నన్ను హింసిల పాలు చేసిన వూ ట వాస్తవవే. అయ్యి నా, నేను నా తండ్రిని అణు వూ త్రం కూడా ద్వేషించలేదు. శింంచవు ని దేవుడితో మొరపెట్టుకోలేదు. దేమటే ఆయు న్ను శింంచాడు. వు నుషి లు గా జన్మించిన వారికి పాటించవలసిన ధర్మాలు, నిర్వర్తించవలసిన బాధ్యతలు కొన్ని ఉన్నాయి. వాటన్నిటినీ పట్టించుకోకుండా, దైవభక్తిని అడ్డు పెట్టుకుని, పెద్దలకు ఇబ్బందీ, విసు గూ కలిగిస్తూ, వారినే ద్వేషించడం భావ్యం కాదు. వు ంచి చెప్పిన నీ వదినను శిక్షించాలంటు న్నావూ ఇదెక్కడి ధర్మం? నన్ను ఆదర్శంగా తీసు కున్న ను వ్వూ నాకన్నా గొప్పభక్తుడివే కావచ్చు. కాని, నీ భక్తి ద్వారా అయ్యి నవారికి ఇబ్బంది కలిగిస్తున్నావూ భక్తి గాబువ ను ఆశిస్తుంది గాని, ద్వేషాన్ని కోరదు. వూ ధభక్తి, వూ ధాచారాలు వు ప్పి కలిగిస్తాయి. ఆలో చించి చూ డు. నీలో వు ంచి వూ ర్పు రాగానే, వీ వాళ్ళే వచ్చి నిన్ను ఇంటికి తీసు కు వెళతారు," అన్నాడు వు ధు వు ధు ర కంఠ స్వరంతో.

"దైవభక్తి అంటే ఏవి టో, వూ ధభక్తితో పెద్దల వు ందు ప్ర షిపిడడం ఎంత అవివే కమో నాకు ఇప్పుడు తెలిసి వచ్చింది. నా కళ్ళు తెరిపించావూ క తజ్ఞతలు," అన్నాడు చంద్రం చేతు లెత్తి మొక్కుతూ.

"చంద్రం, నిన్ను వెతుక్కుంటూ ఎవరు వచ్చారో చూ డు," అంటూ గు డి పై జారి, శోషివచ్చి పడిమన్న చంద్రం వు ఖంపైనీళ్ళు చల్లాడు.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచిన చంద్రానికి ఇంతవరకు జరిగింది కలా? నిజవూ? అని అర్థం కాలేదు. ఎదు రు గా అన్న, వదిన నిల బడి ఉన్నారు. "అన్నాహారాలు లేకుండా ఇక్కడ ఎన్నాళ్ళని ఉంటావూ రా చంద్రం ఇంటికి వెళదాం," అన్నాడు అన్న సూర్యం ఆప్యాయ ంగా.

"నన్ను క్షవి ంచు వదినా," అంటూ చంద్రం లేచి, అన్నావదినల వెంట బయలు దేరాడు. అతనిలో వచ్చిన వూ ర్పుకు ఇంట్లోని పెద్దలందరూ ఎంతగానో సంతోషించారు.





ఆవు-దూడ

రాఘుమితులో నారయ్యు,ాబరయ్యు వి ఇర్ర గ్ర పోర్ర గ్ర ఇళ్ళ్ర. వాళ్ళ పోలాలు కూడా పిక్క పిక్కనే ఉన్నాయి. వారి ఇళ్ళకు ఒక్కటే ప్రిహిరీ గోడ. ఇళ్ళ వు ధ్య అడ్డు గోడ లేదు. నారయ్యు భార్య కాంతవు్మకు,ాబరయ్యు భార్య శాంతవు్మకు దైవభక్తి ఎక్కువ. కాడి ఎద్దులూ, రెండేసి గేదెలూ ఉన్నా, రెండు కుటుం బాలకు ఆమూ లేమాభార్యల కోరిక వీ ద నారయ్యు, పేరయ్య పశువుల సంతకు వెళ్ళి చెరొక ఆమూ కొన్నార్ర. గోపై జకుఅవకాశం ఏర్పడినందు కు కాంతవు్మ, శాంతవు్మ చాలా సింతోషించార్ర. ఆమూను శ్రద్ధగా పేంచ సాగార్ర.

నారయ్యు ఆవు వరసగా రెండుసార్లు కోడెదూడను ఈనింది. పేరయ్య ఆవు రెండు సార్లూ పెయ్యదూడను ఈనింది. కోడెదూడ అల్లు తే, పొలం పనికి ఉపయోగ పడుతుం దని పేరయ్య ఆశ. రెండు ఆవులూ మూడో సారి చూడితో ఉన్నాయి. ఈసారైనా తన ఆవు కోడెదూడను పేట్టాలనిాబరయ్యు ఆశతో కోర్ర కుంటు న్నాడు. రెండు ఆవులూ ఈనడా నికి సిద్ధంగా ఉన్నాయి. బంధు మూ ఇంట్లో పేళ్ళికోసం నారయ్యు కుటు ంబం వేరే ఊర్ర వెళ్ళవలసి వచ్చింది. వు ర్ర నాడే వచ్చేస్తావు నీ, తన ఆమూ జాగ్రత్తగా చూ స్తూ ఉండవు నీాబరయ్యుతో చెప్పి, నారయ్య కుటుంబంతో సిహా పోర్ర గ్రూ రువెళ్ళాడు.

ాబరయ్యు మనసులో చిత్రమైన ఆలోచన వచ్చింది. ఆ రాత్రి రెండు ఆమూా ఈనితే బామ్మాని అను కున్నాడు. ఆ తరవాత చేయ్య వలసీన దానిని గ్ర రించి ఉత్సాహంగా భార్య శాంతవు్మతో చెప్పాడు. ఆ వూ టవిని ఆవిడ దిగ్భ్రాంతి చెంది, "ఇదేం బు ద్ధండి! వాళ్ళ ఆమూ కోడెదూ డను పేడితే వు నం తెచ్చేసు కోవాలా? వు స ఆమషేయ్యదూ డను పేడితే వాళ్ళ ఆమూ దగ్గర ఉంచాలా? ఎంత అన్యాయ్యు వు ండి? వు ను షు ల కంటే పిశు మూ తవు సింతానాన్ని వు రింత జాగ్రత్తగా కాపాడు కుంటాయి.

గోవిందరాజు రామకృష్ణారావు

కుక్క, పిల్లి, కోతి వంటి వాటిని చూడడం లేదూ! మీరు ఆశించినట్టు దూడను మార్చినా, పలుపు తెంపుకుని అమ్మ దూడను వెతుక్కుంటూ వెళుతుంది," అని హెచ్చరించింది.

సుబ్బరయ్య ఆ మాటలు పెద్దగా పట్టించుకోలేదు. అయితే, విచిత్రంగా ఆ రాత్రి సుబ్బరయ్య ఆశించినట్టే రెండు ఆవులూ ఈనాయి. సుబ్బరయ్య ఆవు పెయ్యదూడను పెట్టింది. నారయ్య ఆవు కోడెదూడను పెట్టింది. శాంతమ్మ ఎంత వారించినా వినకుండా, సుబ్బరయ్య తన ఆలోచనల ప్రకారం దూడలను మార్చాడు. ఆ తరవాత నిద్ర రావడంతో వెళ్ళి పడుకున్నాడు.

మరికాస్సేపటికి గొడ్లపాకలో ఏదో చప్పుడయితే, సుబ్బరయ్య, శాంతమ్మ వెళ్ళి చూశారు. తమ పాకలో నారయ్య ఆవు తన కోడెదూడను నాకుతూ కనిపించింది. మెడలో పలుపు తెగి ఉంది. గబగబా వెళ్ళి నారయ్య గొడ్లపాకలోకి వెళ్ళి చూశారు. అక్కడ తమ ఆవు పెయ్యదూడను నాకుతోంది. పశువులకు తమ సంతానం పట్ల ఉన్న ప్రేమ ఎలాంటిదో సుబ్బరయ్యకు అర్థమయింది. తన భార్య చెప్పిన మాట అక్షరాలా నిజమని గ్రహించి, తను చేసిన పనికి పశ్చాత్తాపపడ్డాడు. నారయ్య ఆవునూ, కోడెదూడనూ నారయ్య గొడ్ల పాకలోకి తీసుకువెళ్ళి వదిలి, తన ఆవునూ పెయ్య దూడనూ తన గొడ్లపాకలోకి తీసుకువచ్చాడు.

మరునాడు ఊరు నుంచి తిరిగి వచ్చిన నారయ్య, కాంతమ్మ తమ ఆవును జాగ్రత్తగా చూసుకున్నందుకు సుబ్బరయ్య దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సుబ్బరయ్య రాత్రి జరిగిన దానిని నారయ్యకు పశ్చాత్తాపంతో వివరించి, "నా దుర్బుద్ధికి నన్ను క్షమించు నారయ్యా," అన్నాడు.

"ఎంతమాట సుబ్బరయ్యా. ఇందులో దుర్బుద్ధి ఏముంది? అయినా, మూడు కోడెదూడలను పెట్టుకుని నేనేం చేస్తాను? వాటిలో నువ్వొక దాన్ని తీసుకో," అన్నాడు నారయ్య.

"నీది చాలా దొడ్డమనసు నారయ్యా. అయితే, నా పెయ్యదూడలలో నువ్వొకటి తీసుకోవాలి మరి," అన్నాడు సుబ్బరయ్య. నారయ్య అందుకు అంగీకరించాడు.

వాళ్ళ మాటలను కొద్ది దూరంలో నిలబడి విన్న కాంతమ్మ, శాంతమ్మలు ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు.





రాకాసిలోయ

13


[కేశవుడూ, జయమల్లూ, ముసలివాడూ మారువేషాలతో తమ గుహ వదిలి బయలుదేరిన రోజునే, బ్రహ్మదండి మాంత్రికుడు కూడా, ఇద్దరు అంగరక్షకులతో వింధ్యారణ్యాలకు ప్రయాణమయ్యాడు. కేశవుడు వాళ్ళు, చీకటిపడే వేళకు ఒకపల్లె చేరారు. ఆ రాత్రి బసచేయడానికి పూటకూళ్ళ ఇల్లు కోసం విచారించగా బ్రహ్మదండి కూడా అక్కడికే వస్తున్నట్టు తెలిసింది. వాళ్ళు ముందుకు కదిలారు. తరవాత-]

కేశవుడు ముసలితండ్రి ముందుండి దారి తీయగా, అందరూ పల్లె దాటి తిరిగి అరణ్యంలో ప్రవేశించారు. ఆ సరికి బాగా చీకటి పడిపోయింది. అరణ్యం అంతా పక్షులా, జంతువులా, కూతలతో, అరుపులతో ప్రతిధ్వనించి పోతున్నది. ముగ్గురూ ఒక చెట్టు కింద కూర్చున్నారు. "ఈ మారువేషాల్లో బ్రహ్మదండి మనను గుర్తించగలడంటావా?" అని అడిగాడు కేశవుడు జయమల్లును.

జయమల్లు అడ్డంగా తల తిప్పుతూ, "ఏమో చెప్పలేం. కాని, ఈసరికే మనం ఒక పొరపాటు చేశాం. గురువు వక్షనానందులు, రచ్చబండ దగ్గర కూచున్న పల్లెవాసులంతా వినేట్టుగా మాట్లాడేశారు. అలా చెయ్యకుండా మాటే బాగుండేది," అన్నాడు.

"అందులో పొరపాటేమున్నది? ఈ దేశాటనలో, ఆయన తన శిష్యులతో మాత్రమే మాట్లాడతాడని నేను లోగడే చెప్పానుగదా?" అన్నాడు ముసలివాడు.

"అవుననుకో. కాని, నీ గొంతులో పలికిన మాసి వాళ్ళల్లో ఎవరైనా గుర్తుపడితే ఏమయ్యేది? మనం ఈ బ్రహ్మమిత్ర రాజ్యపు సరి



హద్దులు దాటేవరకూ, చాలా జాగ్రత్తగా వుసి లు కోవాలి. కాకతాళీయ ంగా బ్రహ్మదండీ, వు నవూ ఒకేసారి బయ లు దేరటం జరిగింది. రాజగు రు మహేసిన ఎత్తు తెలు సి కున్నారు గదా? ఆయ న కాలి బ్రణవే దో నయ ం చేసుంద ను, ఈ మా ంత్రికుడు ఘ్యా లికల కోసం, వింధ్యారణ్యాలకు బయ లు దేరాడట! వు నశత్రు మలు వు హాజిత్తులవూ రివాళ్ళ,'' అన్నాడు జయ వు ల్ల. ము సిలివాడు అమా న్నట్టు తల వై పిస్తూ, చప్పిన లేచికూచు ని, ''ఈ దామిలాసే ఎక్కడో గు ర్రంసికిలించిన ధ్వని అల్లు ంది. మీ కు వినబడిందా?'' అని ప్రశ్నించాడు.

కేశమస్తూ, జయమల్లూ జవాబు చెప్పేంతలో, ఈసారి వు రింత స్పష్టింగా గు ర్రం సికిలించటం వినబడింది. ము గ్గురూ ఆశ్చర్యంగా ము ఖము ఖాలు చూ సి కున్నారు.


''బ్రహ్మదండీ, అతడి అను చరు లూ ఇటే వస్తున్నారు లామూది! వు న చిక్కులన్నీ తీరి, ఈ రాజ్యం సిరిహద్దు లు దాటి త్వరగా పారిపోవాలంటే, వాళ్ళెక్కివస్తున్న గు ర్రాలను కాజేయు ట మొక్కటే మార్గం,'' అన్నాడు ముసలివాడు.

''ఎలా? అదంత తేలికా, అయ్యా?'' అన్నాడు కేశమస్తు.

''అదు గో, ఆ పీలూసు వూ నవు న్నది, గు ర్తు లేదా? నేను పే గు రు మస్తు. ను మ్వా కనిష్ఠిడివీ, జయు వు ల్ల జ్యేష్ఠ డూ. వు నం ఏకాంతంగా మస్తుప్పుడు కూడా అలాగే పీలు చుకోవటం అలవాటు చేసు కోవాలి. సరే, ఇప్పుడు పీ రు ఊ అంటే, ఆ బ్రహ్మాదండి ఎక్కిన గు ర్రాన్ని నేను కాజేయు గలను. పీ రు కూడా, అతడి అను చరు ల గు ర్రాలను కాజేయు గలిగితే, తెల్లవారే సిరికల్లా, ఈ బ్రహ్మమిత రాజ్యమా సిరిహద్దు ల్ని దాటిపోగలం. అప్పుడు, ఏ బెడదా మూడదు,'' అన్నాడు ము సిలివాడు.

అతడి వూ టలకు జయు వు ల్ల నవ్వూతూ, ''నీ ఎత్తుగడ ఏవి టి? మా ంత్రికుడి గు ర్రాన్ని ఎలా పిట్టు కోగలము? అతణ్ణి కత్తితో ఎదిరిస్తావా?'' అని అడిగాడు.

''వాళ్ళను, ఎదు రు పడి, ఈ చీకట్లో యు ద్ధం చేయు టం వు ంచిదికాదు. అప్పుడు రేగే గొడవకు పిల్లెవాసు లు అక్కడికివస్తు, వు నం పిట్టు బడిపోతాం. చడీ చప్పుడూ లేకుండా ఆ గు ర్రాల పీ ది ను ంచి వాళ్ళను పిడగొట్టాలి. నేను చెట్టు పీ ద మూడి, మా ంత్రికుణ్ణి తాడు వేసికింద పిడగొట్టి, వాడి గు ర్రాన్ని వశపరు చుకోగలను,'' అన్నాడు ము సిలివాడు.



''ఈ వయ్యి లో న్వే అంత సాహసం చేయ్య గలిగితే, గ రో, వ్ ం నీకు తీసిపోతావ్ ? ఏం, కేశవా?'' అంటూ లేచి నిలబడ్డాడ్ జయ్ వ ల్ల. ''కేశమా కాదు , కనిష్ఠుడు ! గ ర్తుంచు కో,'' అంటూ ము సిలివాడు కప్పి వ న్నాడు . ము గ్గురూ లేచి, గ ర్రాలు వస్తున్న వైపుకు బయ్ లు దేరారు .

ఈ లోపల బ్రహ్మదండి వ్ ంత్రికుడు , తన అంగర క్షకులైన జితవర్మా, శక్తివర్మలతో కలిసి, పిల్లకోసే వస్తున్నాడు . అతడికి ము ందూ వెనకా వాళ్ళ గ ర్రాలెక్కి వస్తున్నారు .


బ్రహ్మదండికి గ ర్రమెస్వారి ఏమా త్రం అలవాటు లేదు . కాని, కాలినడకన ప్రయ్ ణించటం సాధ్యంకాదు గనక, ప్రాణం బిత్తు కు బిత్తు కు వ ంటూనే గ ర్రమెస్వారికి ఒప్పుకు న్నాడు . చ ట్టూ చీకటి, వ హారణ్యం, దూ రంగా క్రూరజంతు వుల అర్ పులు – అతడికి ఆ వాతావరణం అంతా భీతావహం కలిగిస్తున్నది.

''ఇక రేపటి న ంచీ వ నం రాత్రిళ్ళ ప్రయ్ ణించటం వ్ న కోవాలి. సూ ర్యోద య్ ంతోపాటే వ నం బయ్ లు దేర తాం, సూ ర్యాస్తమ య వ వగానే ఆగిపోతాం. ఇదెం దు కో తెలు సా? ఆ జయ్ వ ల్లా, కేశమా, వాడి తండ్రీ, మ హాదు ర్మార్గు లు . వాళ్ళ చీకటిమా టు న మనమీద దాడిచేసినా చెయ్య వచ్చు. నా గ హికావలికాస్తున్న భటు ల్ని వాళ్ళేం చేశారో, మీ కు తెలు సు గదా?'' అన్నాడు బ్రహ్మదండి.

మ హారణ్యం మ ధ్య, చీకట్లో ప్రయ్ ణ మ ంటేనే హడలిపోతు న్న జితవర్మా, శక్తి వర్మలకు, మా ంత్రికుడి హెచ్చరికమ రింత భీతి కలిగించింది. వాళ్ళ గ ర్రాలను మ రి కాస్త అదిలిస్తూ, ''బ్రహ్మదండీ, నువ్వు చెప్పింది బాగుంది. అలాగే చేద్దాం. ఏదీ, మ నం చేర వలసినపిల్లె? ఎంతకీరాదే!'' అన్నార చ ట్టూ చీకట్లోకి భయ్ ంగా చూ స్తూ.

బ్రహ్మదండి వాళ్ళ ప్రశ్నకు ఏదో జవాబు చెప్పబోయి , అంతలోనే కీచు గొంతు తో, ''చచ్చాన , ద్రోహం, మోసం, నా నడుంకేదో ఉచ్చుపడింది!'' అంటూ అరిచాడు .

''పొరపాటు ! కంఠానికని విసిరిన ఉచ్చు తాడు , నడు ము కు పడింది!'' అన్న అపస్వ రం చెట్టు మీది నుంచి వినబడింది. అదే సమ య్ ంలో జితవర్మా శక్తివర్మలిద్దరూ , ''వింత జంతు వు, వింతమృగం!'' అంటూ కెవ్వుమని అరిచి గ ర్రాల మీ ంచి పిట్టదప్పి కిందకు పడిపోయా రు . అంతా కను రెప్పపాటు కాలంలో జరిగి పోయి ంది. బ్రహ్మదండి చెట్టుకొమ్మ



నుంచి వేలాడుతున్నాడు. పైనుంచి అతడి గుర్రం మీదికి ముసిలివాడు దూకాడు. మరుక్షణమే కేశవయ్యా, జయమల్లూ ఒక్క ఎగురున జితవర్మా, శక్తివర్మల గుర్రాలను అధిరోహించారు.

''జ్యేష్ఠా, కనిష్ఠా! ఊఁ, రండి!'' అంటూ ముసిలివాడు తన గుర్రాన్ని అరణ్యానికి అడ్డంపిడి పరిగెత్తించసాగాడు. ఆసరికి బ్రహ్మదండికి కాస్త ధైర్యం వచ్చింది. అతడు తన నడుముకు బిగిసీమన్న తాడును అటూ ఇటూ గుంజుతూ, ''జితా, శక్తీ! ఎక్కడ? మీరు చూసింది వింతమగవా? అల్లుతే వాళ్ళు కేశవయ్యా, జయమల్లూ, ముసిలి వాళ్ళా అల్లు మాటారు. ఆ జయమల్లు ఒక్కడికే ఆ విద్య తెలుసు. వాళ్ళను వెంబడించండి. పిట్టుకోండి! నరకండి!'' అంటూ కేకలు వేశాడు.

జితవర్మా, శక్తివర్మా ఆ మాటలతో కాస్తి ధైర్యం తెచ్చుకుని లేచి నిలబడి, ఒరనుంచి కత్తులు దూసంతలో, బ్రహ్మదండి ఏడుపు గొంతుతో, ''జితా, శక్తీ! ఆగండి, ఆగండి. ముందిటు రండి! నన్ను ఈ కొమ్మనుంచి కిందికి దించండి,'' అని అరిచాడు.

జితవర్మా, శక్తివర్మలు అతణ్ణి సమీపించి, బ్రహ్మదండి నడుముకు బిగిసీమన్న తాడును తమ కత్తులతో నరికి, దభీమంటూ కింద పడబోతున్న అతణ్ణి, మధ్యలోనే పిట్టుకుని దించి నిలబెట్టారు.

పిల్లపిక్కగా అరణ్యంలో రేగిన ఈ కల్లోలం, పిల్లవాసుల చెవిని బడింది. వాళ్ళు కాగడాలూ, కర్రలూ తీసుకుని అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చారు. బ్రహ్మదండినీ, అతడి అంగరక్షకుల్నీ ఆ స్థితిలో చూసి వాళ్ళకు కలిగిన ఆశ్చర్యం అంతా ఇంతా కాదు.

''అలా గోళ్ళు గిల్లుకుంటూ చూస్తారేం, మతులేమన్నా పోయ్యాయ్?'' అంటూ బ్రహ్మదండి వాళ్ళ మీద విరుచుకుపడ్డాడు. ''మేమ రాజుగారు పంపగా వచ్చిన, ఆస్థానోద్యోగులం! ముగ్గురు రాజద్రోహులు మా గుర్రాలను అపహరించుకుని, అటుగా పారిపోయారు. వాళ్ళను పిట్టుకోండి అదష్టివంతుడికి అర్ధ రాజ్యం!'' అంటూ పెళ్ళు కొరికాడు.

పిల్లవాసుల్లో సాహసివంతులైన కొందరు యువకులు, బ్రహ్మదండి చూపిన వైపుకు పరిగెత్తారు. తతిమ్మావాళ్ళు బ్రహ్మదండినీ, జిత, శక్తివర్మనూ తమ పిల్లెకు తీసుకుపోయారు.


జయమల్లూ, కేశవుడూ, అతడి ముసలి తండ్రీ ఎక్కిన గుర్రాలు అరణ్యానికి అడ్డంపడి పరిగెత్తసాగినై. కాని, చీకటీ, దారి నడ్డగించే చెట్లకొమ్మలా, ముళ్ళపొదలా ఆటంకాల వల్ల, వాళ్ళు అనుకున్నంత వేగంగా పారిపోలేక పోయారు. ఇంతలో వాళ్ళకు వెనకగా, కాగడాలూ, కర్రలతో వస్తున్న పిల్లైయ్య మనుషులు కనిపించారు.

"మనం చిక్కులో పడ్డాం," అన్నాడు జయమల్లు గుర్రం ఆపించి వెనుదిరిగి, తమను వెంబడిస్తున్న పిల్లైవాని మనుషులకేసి చూస్తూ.

"చిక్కుల్లో పడటం మనకేమన్నా కొత్తా? ఇది మొదటిసారీ కాదు, ఆఖరుసారీకాదు," అంటూ ముసలివాడు నవ్వుకుని, "అదిగో, అక్కడేదో దీపపుకాంతి లాంటిది వస్తున్నది, మీకు కనబడుతున్నదా? బహుశా, అది అరణ్యంలో నివసించే, ఏ గొడ్లకాపరి ఇల్లో అయి ఉంటుంది. మనం సరాసరి అక్కడికెళ్ళి, ఆ ఇంట్లో దాక్కునేందుకేమైనా అవకాశం ఉంటుందేమో ప్రయత్నిద్దాం. అంత తప్పని సరైతే, గుర్రాలను వదిలేద్దాం" అన్నాడు.

ముగ్గురూ, ఆ దీపపుకాంతి కనిపిస్తున్న వైపుకు తమ గుర్రాలను ఉరికించారు. వాళ్ళు దాన్ని సమీపిస్తుండగానే, చెట్లచాటు నుంచి రెండు కంఠాలు, "ఎవరా వచ్చేది? ఆగండి!" అంటూ కఠినంగా హెచ్చరించినై.

ఆ హెచ్చరిక వింటూనే ముసలివాడు గుర్రం దిగి, "అయ్యా, మీరెవరో మాకు తెలియదు. మేం యాత్రికులం. వివిధ ప్రాంతా




లను సిందర్శించు కుంటూ వస్తున్నాం. వు వు్మల్ని దోచు కునేందు కు బందిపోటు దొంగలు వెంటబడితే, ఇటు పారిపోయి వస్తున్నాం. వాళ్ళ కాగడాలవెలుగూ, చేతు ల్లో కర్రలూ వీ రూ చూాసు ఉాటార్ర !'' అన్నాడ్ర.

వు సిలివాడ్ర వూ ట వు గించీ వు గించక వు ందే, దీపిం గప్పిన ఆరిపోయి ంది. ఒక ఆజాను బాహుడైన కోయవాడు, పెద్ద ఈటె ఒకటి పట్టుకుని, అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చాడ్ర. అతడ్ర కేశవుణ్ణీ, జయ వు ల్లనూ చూ స్తూనే, ''వీ రా ఎగ్ర వస్ర న్న పిల్లె వెఖీూ న్ర ంచేనా రావటం? ఆ పిల్లె వాస్రి ల్లో సిగం వు ందికి ధనం దోచు కోవటం వ త్తీ, తతివూ్మ సిగానికీ వినోదం కోసిం గొంత్ర లు కోయ్ర టవే పిని. వీ రేవీ భయ్ర పిడకండి, వీ ర॑ఱ భారం నాది!'' అంటూ పిక్కకు తిరిగి, ''ఓ హోయ్ర, ఆ కాగడాలు పిట్టుకువచ్చే వాళ్ళ వీ ద గ్ర రిచూ సీ బాణాలు వదలండి! వాళ్ళ్ వు రొక్క అడుగైనా ముందుకు రాకూడదు,'' అన్నాడ్ర.

అప్పిటివరకూ నిశ్శబ్దంగాఉున్న ఆ ప్రాంతం కేకలతో హెచ్చరికలతో వూ ర్మోగ పోయి ంది. కోయ్ర యువకులు చెట్ల మీది నుంచీ, పొదల వూ టు న్ర ంచీ పిల్లె యు్ర వకుల వీ దికి గ్ర రి చేసీ బాణాలు రివ్వారివ్వావు ంటూ వదల సాగార్ర. చూ స్తూండగానే ఆ ప్రిదేశవు ంతా యు్ర ద్ధరంగంగా వూ రింది. అర్ధరాజ్యం వస్తుం దన్న ఆశతో పిల్లెయు్ర వకుల్లూ, తవు కుల పేద్ద ఆజ్ఞను పాలించే పిట్టుదలతో కోయ్ర యు్ర వకుల్లూ సింకుల సివ్ర రం సాగించార్ర. బాణంవేటు దాటి వు ంధ్ర కు వచ్చిన పిల్లె యు్ర వకులతో, కోయ్ర యు్ర వకులు కర్రలు తీస్రి కుని పోరాడ సాగార్ర. ఓ ॑ఱకాలం కోయ్ర ల కులపేద్ద ఆ ద శ్యం కేసీ చూ సీ, తల పింకిస్తూ, ''వూ వాళ్ళ ధాటికి, ఆ ధ్ర ర్మా ర్ణులు నిలబడలేర్ర, ఆ సింగతి నాకు తెలు స్రి! అయి నా, ఇక ఈ రాత్రికి, ఈ ప్రిదేశం ॑వ కరం కాధ్ర. నా ర॑ఱ కోరిన వాళ్ళన్ర కాపాడే బాధ్యత నాది కనక, వి వు్మలన్ర ఒక రహిస్యే ప్రిదేశానికి తీస్రి కుపోతాన్ర రండి,'' అంటూ బయ్ర లు దేరాడ్ర. జయ్ర వు ల్లూ, కేశవుడ్రూ, వు సిలివాడ్రూ అతనికి వెనకగా, గుర్రాలను కళ్ళాలు పిట్టుకుని నడిపీంచు కుంటూ కది లార్ర.


–(ఇంకాఉాద)





ఇద్దరు సౌందర్యవతులు

పట్టు వదలని విక్రవూర్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై న్రంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే వక్షనంగా శ్మశానం కేసీ నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, ఇంత అర్ధరాత్రివేళ విషిసిర్పాలూ, భూతప్రేతాలూ, నక్కల ఊళలతో అతి భయంకరంగావున్న ఈ శ్మశానంలో, ఒక దేశపాలకుడివైన నువ్వు ఏ బహిత కార్యాన్ని సాధించదలచి ఇంతగా శ్రవుస్తున్నావో అన్రాహ్యంగా ఉన్నది. ఒకవేళ కార్యసాధనలో విజయం సీద్ధించాక, చంద్రగిరి యువరాజు జయంతుడిలాగా చిత్తచాంచల్యంతో చేజిక్కిన ఫలితాన్ని జారవిడుచుకోగలవేమో అన్న శంక కలుగుతున్నది. ఈ



విషయమై న వ్యాతగ్ర హేచ్చరికగా మాడేం దు కు, ఆ యువరాజు కథ చెబుతాను, శ్రమ తెలియ కుండా, విను ,'' అంటూ ఇలా చెప్ప సాగాడు :

చంద్రగిరి యు వరాజు జయ ంతు డు వివాహివయ స్కు డయ్యా డు . తన కాబోయే భార్యను తానే ఎంపిక చేసు కోవాలన్నది, అతడి గాఢమైన కోరిక. ఈ కారణంవల్ల తల్లిదండ్రు లు ఎన్ని సంబంధాల గు రించి చెప్పినా తిరస్కరించేవాడు .


ఒక రోజున జయ ంతు డు సాయ ంకాల వాహ్యాళి న ుంచి తిరిగి రాగానే, మ హారాణి అతడికొక చిత్రపటాన్ని చూపుతూ, ''ఈమె విన్నకోట రాకుమా రి. రాజుకు ఒక్కగానొక్క కూతు రు . మా వదినగారి పుట్టింటివైపు బంధు వు . నాకూ, మీ నాన్నగారికీ ఈ సంబంధం ఎంతగానో నచ్చింది,'' అన్నది. జయ ంతు డు ఆ చిత్రపటం కేసీ సరిగా చూడనైనా చూ డ కుండా, ''ఈ అమ్మా యి నాకు ఏమా త్రం నచ్చలేదు ,'' అని అక్కడి న ుంచి వెళ్ళి పోయా డు .

ఆ రాత్రి జయ ంతు డికి చాలాసేపటి వరకూ నిద్రపట్టలేదు . తను ఈ రాజభవనం లోనే ఉండిపోతే, తనకు నచ్చిన అమ్మా యి ని ఎంపిక చేసు కోవడం అసంభవం.తనకు నచ్చే అమ్మా యి కోసం రాజ్యం నలు దిక్కులా వెదకడం మే లు ! ఆలస్యం చేయ కూడదు అను కుంటూ , అతడు రాత్రికి రాత్రే గు ర్రం మీ ద బయ లు దేరాడు .

సూ ర్యోదయ ం కావస్తు ండగా, జయ ం తు డు దట్టమైన ఒక అడవిలోని కొండ ప్రాంతాన్ని చేరాడు . అక్కడ కొండ మీ ది న ుంచి ఒక మ నోహరమైన జలపాతం పేద్ద ధ్వనితో దిగ వ ను న్న చలవరాళ్ళ మీ ద పడు తు న్నది. ఆ జలపాతానికి కొద్ది దూ రంలో ఒక అంద మైన కుటీరం అతడి కళ్ళబడింది. గు ర్రాన్ని దిగి జయ ంతు డు ఆ కుటీరంకేసీ నడిచాడు .

ఆ కుటీరం ము ందు న్న రకరకాల పూ ల మొక్కల మ ధ్య ఇద్దరు సౌందర్యవతు లు తిరు గు తూ పూ లు కోస్తు న్నారు . అటు వంటి సౌందర్యవతు లను జయ ంతు డు ఈనాటి వరకూ చూ డకపోవడమే కాక, అలాంటి వారు ఉండగలరని ఊహించనైనా లేదు .

జయ ంతు డు వారిని సమీ పిస్తూ , ''మీ రు అపురూపమైన సౌందర్యవతు లు . అలాంటి మీ రు ఈ అడవికి అంకితమై పోవడం చాలా ఆశ్చర్యంకలిగిస్తు న్నది,'' అన్నాడు .



జయు ంతు డిని చూసీ వు ంధు కొద్దిగా కంగార్ర పిడిన ఆ యు వతు ల్ర , "సౌందర్యా నికి అర్థం ఎవరూ చెప్పలేరు. సౌందర్యం అనేది చూసు వాళ్ళనయ్ర నాల్లో మూటు ంది. వూ నాన్నగార్ర గొప్ప జ్యోతిష్కు డ్ర . అడవి, జలపాతం, చక్కని పూలతోట, అందమైన కుటీరం-ఇలాంటి వాతావరణంలో, ఒక్క సింవత్సరం నివసిస్తే, వూ భవిష్యత్తు అధ్భ తంగా మూటు ందని ఆయ్ర న ఇక్కడ నివాసిం ఏర్పరిచాడ్ర . నిన్ననే ఒక సావు ంత రాజు ఆహ్వానించగా పొరుగు ప్రాంతం వెళ్ళాడు," అన్నార్ర .

ఇంతకూ వీ రెవర్ర ? అని ఆ సౌందర్య రాశు ల్ర ప్రిశ్నించక వు ందే జయు ంతు డ్ర , 'నేన్ర , తల్లిదండ్ర్ర ల ప్రిమే య్ర ం లేకుండా, నాకు నచ్చిన కన్యన్ర వివాహి వూ డాలన్న ఉద్దేశంతో ప్రాసాదం న్ర ంచి రహిస్యంగా బయ్ర ల్ర దేరాన్ర . వీ ఇద్దరిలో ఎవరిని వివాహి వూ డడం అయ్ర నా, నాకు ఇష్టిమే .వీ నాన్న గార్ర తిరిగిరాగానే, ఆయ్ర నతో వూ ట్లాడ తాన్ర ," అన్నాడ్ర .

అంత స్పూ టిగా జయు ంతు డన్న వూ ట లకు త శ్ళపిడిన యు వతు లిద్దర్రూ , తవు లో తావు ఏదో వూ ట్లాడ్ర కుని, 'వే వు ద్దరం కవలలం! ఒకే వ్యక్తితో వూ వివాహిం జర్ర గ్ర తు ందని, వూ నాన్న ఏనాడో చెప్పాడ్ర ," అన్నార్ర .

"ఎలాంటి సింశయు ం లేకుండా నేన్ర , వీ ఇద్దరినీ వివాహి వూ డతాన్ర . వీ ర్ర రూ పింలో ఒకే విధంగావున్నా, వీ గ్ర ణ గణాల్ర భిన్నంగా మూటాయ్ర ని అన్ర కుంట్ర న్నాన్ర . నేనెవరైందీ ఈ సరికి మీరు గ్రహించే మూటార్ర . వీ వు నస్తిత్వాల గ్ర రించి కాస్తి వివరించండి," అన్నాడ్ర జయు ంతు డ్ర , దాపిణాన్ర న్న తిన్నె మీద కూర్చుంటూ.

ఆ ప్రిశ్నకు యు వతు లిద్దర్రూ చిర్ర నవ్వు నవ్వి, "వూ ఇద్దరికీ పింతం, పిట్టు దల ఎక్కువ. ఎవరికి వాళ్ళం అధికులం అన్ర కుంటాం. అంతేకాద్ర , అన్ర కున్నది సాధించ నిదే నిద్రపోం; అందుకు ఎంతకైనా తెగిస్తాం!" అన్నార్ర .

"ఓహో, అలాగా!" అని జయు ంతు డ్ర ఒక క్షణం ఆగి, "నా గ్ర రించి వీ అభిప్రాయ్ర ం ఏవి టో నిర్మొహివూ టంగా చెప్పండి," అన్నాడ్ర .

ఆ యు వతు లిద్దర్రూ కూడబల్ర క్కుని, "ఎంతో తెలివీ, వివేకం మున్నవాడ్ర , వూ కు



భర్తగా లభిస్తాడని, నాన్నగారు ఎప్పుడో చెప్పారు. మా పేర్లు మందారం, సంపంగి. ఎవరు మందారమో, ఎవరు సంపంగో చెప్పండి!'' అన్నారు.

జయంతుడు కొద్దిసేపు ఆలోచించి, ఎవరు మందారమో, ఎవరు సంపంగో చెప్పాడు. ఇది విన్న యువతులు ఎక్కడలేని ఆశ్చర్యంతో, ''అంత రూఢిగా ఎలా చెప్పగలిగారు?'' అని అడిగారు.

అందుకు జయంతుడు, ''మీ రిద్దరూ కవలలు; ఒకే రూపురేఖల్లో ఉన్నారు. అయితే, ఒకరి శరీరచ్ఛాయ గులాబీ, మరొకరిది పచ్చని పసుపు. బాల్యంలో శరీరచ్ఛాయను బట్టి పువ్వుల్ని సులభంగా గుర్తించడానికి, ఒకరికి మందారం అనీ, మరొకరికి సంపంగి అనీ పేర్లు పెట్టి ఉంటారని ఊహించాను,'' అన్నాడు.

''మాకు వయసులో కొన్ని ఘడియల తేడా మాత్రమే. మాలో ఎవరు పెద్ద, ఎవరు చిన్న అన్నది చెప్పగలరా?'' అన్నారా అందగత్తెలు.

జయంతుడు ఒక క్షణం ఆగి, ''అందుకు నాకు సాయంత్రం దాకా వ్యవధి కావాలి,'' అన్నాడు.

''అలాగే!'' అంటూ యువతులిద్దరూ తృప్తిగా తలలూపారు.

ఆ సాయంత్రం మందారం, సంపంగి అరటి ఆకుల్లో రెండు కూరలు, రెండు పచ్చళ్ళు, పాయసంతో జయంతుడికి రుచికరమైన ఆహారం తయారు చేశారు. భోజనం తర్వాత జయంతుడు కాసేపు విశ్రాంతి తీసుకుని యువతులతో, ''మీలో మందారం పెద్దది, సంపంగి చిన్నది,'' అని చెప్పాడు.

''ఆహా, నిజం! ఇంతకూ ఎలా ఊహించగలిగావు?'' అని అడిగింది మందారం.

''సాధారణంగా పెద్దవాళ్ళే వంట, ఇంటి నిర్వహణ చూస్తారు. చిన్నవాళ్ళు పైపనులు చేస్తారు. మందారం వంట చేసింది. సంపంగి ఆకువేసి భోజనం వడ్డించింది. అది గమనించే, మీలో ఎవరు పెద్దో, ఎవరు చిన్నో ఊహించాను,'' అన్నాడు జయంతుడు చిన్నగా నవ్వుతూ.

మందారం, సంపంగి కొద్ది దూరం వెళ్ళి ఏదో మాట్లాడుకుని తిరిగి వచ్చి, జయంతుణ్ణి, ''నువ్వు సునిశితమైన తెలివితేటలూ, తార్కికమైన ఆలోచనా సరళీ ఉన్నవాడివని ఒప్పుకుంటున్నాం. అందులో సందేహం లేదు. ఐతే, మా ఇద్దర్నీ పోషించగల ఆర్థిక స్థోమత నీకున్నదా?'' అని అడిగారు.

జయంతుడు పెద్దగా నవ్వి, తానెవరైందీ చెప్పి, "ఇంకా ఏమైనా అనుమానాలున్నాయా?" అని ప్రశ్నించాడు.


ఆ ప్రశ్నకు మందారం వెంటనే, "జాతక రీత్యా మా ఇద్దరికీ ఒకే వ్యక్తితో వివాహం జరగడంతో పాటు, ఒకే రోజు కుమారులు జన్మిస్తారట! ఐతే, చిన్నదైన సంపంగి కొడుకు కొన్ని ఘడియలు ముందుగా జన్మిస్తాడు. పెద్ద రాణీని కాబోయే నా కుమారుడు కొద్ది ఘడియలు చిన్నవాడు. అటువంటప్పుడు, మా ఇద్దరి కుమారులలో, మీరు ఎవరిని రాజుగా ప్రకటిస్తారు?" అని అడిగింది.

దానికి జయంతుడు, "ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి కొంత సమయం కావాలి," అన్నాడు.

"అలా అయితే, రాత్రి అంతా ఆలోచించుకోండి. తెల్లవారి మీ అభిప్రాయం చెప్పండి," అన్నారు, అక్కాచెల్లెళ్ళిద్దరూ.

ఆ రాత్రి జయంతుడు నిద్రించేందుకు ఒకగది ఏర్పాటు చేశారు. మర్నాటి ఉదయం మందారం, సంపంగిల తండ్రి తిరిగి వచ్చాడు. మందారం, తండ్రికి జరిగిందంతా వివరించి, అతడు పక్క గదిలో నిద్రపోతున్నాడని చెపుతూ ఉండగా, సంపంగి వెళ్ళి, జయంతుడి గదిలోకి తొంగి చూసింది. అక్కడ జయంతుడు కనిపించలేదు.

ఆమె తిరిగి వచ్చి, వాళ్ళతో, "గదిలో అతను లేడు. ఏమైనా, కాబోయేరాజుకు ఒక రోజు, మన ఇంట ఆతిథ్యమిచ్చామనే సంతృప్తి మనకు మిగిలింది!" అన్నది నవ్వుతూ.



ఇది జరిగిన కొద్ది రోజుల తర్వాత, తల్లిదండ్రులు ఏర్పాటు చేసిన ఒక రాకుమారితో జయంతుడి వివాహం జరిగిపోయింది.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గొప్ప సౌందర్యవతులైన మందారం, సంపెంగిల పట్ల జయంతుడి ప్రవర్తన మర్యాదహీనంగానూ, అనాగరికంగానూ లేదా? తన కాబోయే భార్యను తనే ఎంపిక చేసుకోవాలన్న దృఢ నిశ్చయంతో బయలుదేరిన అతణ్ణి వివాహమాడేందుకు, అందచందాలూ, మంచి వాక్చాతుర్యంగల యువతులు తమ అంగీకారం తెలియజేశారు. ఐనా, అతడు వారిని కాదని, తల్లిదండ్రులు నిశ్చయించిన కన్యను వివాహమాడడం అసమంజసం కాదా? ఆశించిన కార్యం ఫలించాక, ఏ కారణంవల్లనో అతడు చిత్తచాంచల్యానికి గురైనట్టు కనబడుతున్నది కదా? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పక పోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "మందారం, సంపెంగి–జయంతుడి సమయజ్ఞతా, తార్కిక జ్ఞానం ఏపాటివో తెలుసుకునేందుకు, కొన్ని జటిలమైన ప్రశ్నలడిగారు. ఆ విధంగా అక్కచెల్లెళ్ళిద్దరూ, తమ ప్రశ్నల ద్వారానే కాక, తమను గురించి తాము చెప్పుకున్న విషయాలను బట్టి–వాళ్ళిద్దరిలోనూ అహం, పంతం, పట్టింపులతో పాటు, ఆశించినది సాధించి తీరాలనే మొండినైజం కూడా ఉన్నదని, జయంతుడు గ్రహించాడు. అలాంటి వాళ్ళు తనకు రాణులైతే, భవిష్యత్తులో ఎవరికి వారు తమ కుమారుడే రాజు కావాలని పంతం పట్టి, అంతఃపుర శాంతికీ, రాజ్య భద్రతకూ ముప్పు తేగలరు. రాజుకు తన కోరికలూ, సంతోషాల కన్న దేశభద్రత, ప్రజల సుఖశాంతులు ముఖ్యం! ఇలా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చిన జయంతుడు, తల్లిదండ్రులు నిశ్చయించిన కన్యను వివాహమాడాడు. ఇందులో, అతడి వివేచనా శక్తీ, పరిశీలనా జ్ఞానం తప్ప, చిత్తచాంచల్యం అంటూ ఏమీ లేదు," అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : మాచిరాజు కామేశ్వరరావు రచన]



చందమామ కబుర్లు


తొమ్మిదేళ్ళ వయసు సినిమా డైరెక్టర్



తొమ్మిదేళ్ళ కిషిన 24 కన్నడ సినిమాలలోనూ, 5 మెగా సెరియల్సలో దాదాపు 1000 ఎపిసోడ్సలోనూ, కెమెరా ముందు బాలపాత్రలను పోషించాడు. ఇప్పుడు సినిమా దర్శకుడైకెమెరా వెనుక్కు వెళ్ళాడు. అతడు దర్శకత్వం వహించిన 'కేరాఫ్ ఫుట్‌పాత్' అనే కన్నడ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. తను నటించిన సినిమా దర్శకుల నుంచీ, కెమెరామెన్ల నుంచీ అతడు దర్శకత్వం మెళకువలను నేర్చుకున్నాడు. ఒకనాడతడు వీధుల్లో వార్తాపత్రికలనూ, తినుబండారాలనూ అమ్మే పిల్లలను చూశాడు. వాళ్ళు తల్లిదండ్రులు లేని అనాథలని తండ్రి కిషినతో చెప్పాడు. అంతే, బడికివెళ్ళి చదువుకోవాలని తపించే అనాథ కుర్రవాడి కథ కిషిన బుర్రలో తయారయ్యింది. దాన్ని కాగితం మీద పెట్టాడు. ఆ కథను సినిమాగా తీస్తే బావుంటుందని తండ్రి సలహా ఇచ్చాడు. నిర్మాతగా డబ్బులు పెట్టడానికి అతని తల్లి సంసిద్ధత తెలియజేసింది. జాకీ ష్రాఫ్, శౌరబ్ శుక్లా వంటి ప్రసిద్ధులు, జాతీయ పురస్కారాన్ని అందుకున్న కన్నడ నటి తార మొదలైనవారు అతని చిత్రంలో నటించడానికి అంగీకరించడం గొప్పవిశేషం. సెట్స్ మీద పనిచేయడానికి తన చిన్నవయస్సు ఒక సమస్య కాదని అతడు చెబుతున్నాడు. "ప్రతి ఒక్కరూ మిగతా డైరెక్టర్లను చూసినట్టే నన్నూ చూస్తున్నారు," అంటున్నాడీ ప్రపంచంలోకెల్లా అతి పిన్నవయసు దర్శకుడిగా గుర్తింపు పొందాలని ఆశిస్తున్న తొమ్మిదేళ్ళ కుర్రాడు. ఇప్పటికే తన సినిమా చారాన్ని గిన్నిస్ వారికి పంపాడు. ప్రస్తుతం అతి చిన్నవయస్సు దర్శకత్వం అన్న రికార్డును 1973వ సం.లో తన 13వయేట ఒక సినిమాకు దర్శకత్వం వహించిన నెదర్లాండ్సుకు చెందిన సిడ్నీ లింగ్ సృష్టించాడు. 1996వ సం. జనవరి 6వ తేదీ జన్మించిన కిషిన, గాయకుడూ సంగీత దర్శకుడూ కూడా. అతని తొలి మ్యూజిక్ ఆల్బమ్ 15,000 కాపీలు అమ్ముడయ్యాయి.

మహనీయుల జీవితాల్లో ఆసక్తికర ఉదంతాలు (9)

ఏదీలేని అన్నీకలిగిన యోగి!



గంగా తీరంలోని అతి పురాతనమైన పవిత్ర నగరం వారణాశిలో నూటయాభై సంవత్సరాలు జీవించిన ఒక గొప్పయోగి 1887 శీతాకాలంలో కాలధర్మం చెందాడు. ఆయన ఎప్పుడు ఎక్కడ జన్మించాడో తెలుసా?

ఆసక్తిగలిగిన ఆయన భక్తులు కొందరు యోగి పుట్టు పూర్వోత్తరాలను గురించి జరిపిన అన్వేషణలో సందేహాలకు తావులేని కొన్ని నిజాలు బయటపడ్డాయి. ఆయన ఆంధ్రరాష్ట్రం విజయనగరం సమీపంలోని హోలియా అనే గ్రామంలో 1607వ సం.లో జన్మించాడు. నరసింగరావూ విద్యావతీదేవి ఆయన తల్లిదండ్రులు.


పరమ శివభక్తులైన తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు శివరాం. చిన్నప్పటినుంచే ఆయనలో ఆధ్యాత్మిక అన్వేషణ ఆరంభమైంది. దేశాటన చేస్తూ పలువురు యోగులను, సాధువులను దర్శించసాగాడు. అలా ఆఖరికి పుష్కర్ చేరాడు. రాజస్థాన పుష్కర్‌లోని ఆయన గురువు ఆయనకు పెట్టిన పేరు గణపతి సరస్వతి. అయితే, జీవితంలో ఎక్కువ కాలం గడిపిన వారణాశిలో మాత్రం ఆయన తైలంగ (త్రైలింగ)స్వామి గానే ప్రసిద్ధుడు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చినవాడు కావడం వల్ల ఆయనకు ఆ పేరు ఏర్పడి ఉండవచ్చు. ప్రాచీన కాలంలో బీహార్, బెంగాల్, ఒరిస్సా, ఆంధ్ర ప్రాంతాలు -అంగ, వంగ, కళింగ, త్రి(త్రై)లింగ రాజ్యాలుగా పిలువబడేవన్న

విషయం పీలో చాలా మందికి తెలిసి ఉంటుంది.

తైలంగస్వామి ఎన్నో అద్భుతాలను ప్రదర్శించాడు. ప్రత్యక్షంగా చూసినవారు వాటిని గ్రంథస్థం చేశారు. ఆయన నగ్నంగా తిరిగేవాడు. ఆనాటి పాలకులైన ఆంగ్లఅధికారుల భార్యలు అందుకు అభ్యంతరం తెలిపారు. ఆయన్ను మొదట ఖైదు చేయమని ఆజ్ఞాపించిన న్యాయమూర్తులు ఆయన నిరాడంబరతకూ, ప్రదర్శించిన అర్థవంతమైన అద్భుతాలకూ అబ్బురపడి చెందారు. ఆ తరవాత, అసాధారణమైన ఆయన జీవనశైలికి ఎవరూ ఆయన్ను వేధించకూడదని ప్రకటనలు జారీచేశారు.

ఆయన చూపిన అద్భుతాలను ప్రత్యక్షంగా చూసినవారినుంచి, వివరాలు సేకరించి, ఆయన జీవిత చరిత్రలో వాటిని పొందుపరిచారు. అలాంటి వాటిలో ఒకదానిని గురించి మాత్రం ఇప్పుడు ముచ్చటించుకుందాం. యోగి గంగా నదిని మాతృమూర్తిలా భావించేవాడు. ఎంతసేపైనా గంటలకొద్దీ నీళ్ళలో మునిగి ఉండేవాడు. సునాయాసంగా ప్రవాహానికి ఎదురీదేవాడు.

ఒకనాడు ఉజ్జయిని రాజు పడవలో గంగానదిని దాటుతున్నాడు. యోగి హఠాత్తుగా నదిమధ్యనుంచి పైకిలేచి పడవలోకి ఎక్కాడు. రాజుతోపాటు పయనిస్తున్న స్థానిక ప్రముఖులు యోగిని గురించిన విశేషాలను ఆయనకు తెలియజేశారు. రాజు గౌరవంతో యోగికి సమర్పించాడు. అయితే, యోగి దాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, పసిబిడ్డలా రాజునుంచి రత్నాలు పొదిగిన ఖడ్గాన్ని తీసుకుని అటు ఇటూ తిప్పి చూసి, ఉన్నట్టుండి పిల్లలు విరిగిపోయిన ఆటబొమ్మను విసిరి వేసినట్టు, నీళ్ళలోకి విసిరాడు! ఆగ్రహం చెందిన రాజు



య్యోగిని ధూషించాడు. విలువైన ఖడ్గాన్ని పోగొట్టుకున్నాం కదా అని ఆవేదన చెందాడు. అది మామూలు ఖడ్గం కాదు. బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఆఖ ఇండియా నుంచి బహుమతిగా అందుకున్నది. అది తన అంతస్తుకు ఆనవాలు!

"ఈ తిక్క సిన్యాసీ పాత్ర గాను! నాకు సొంతమైన ఆ విలువైన ఖడ్గం పోయింది కదా! నేను ఇప్పుడేం చేయను?" అనుకుంటూ రాజు య్యోగిని నానా మాటలు అన్నాడు. అయితే, యోగి మోములో ఎలాంటి స్పందనా కనిపించలేదు.

పిడవ తీరాన్ని సిపీ పించింది. తైలంగస్వామి య్యథాలాపంగా తన చేతిని లోతులేని నీళ్ళలోకి ముంచి, రెండు ఖడ్గాలను తీసి దిగాలు పడిపోయిన రాజుకు చూపిస్తూ, "నీ ఖడ్గాన్ని తీసుకో," అన్నాడు. అయితే, రెండు ఖడ్గాలూ చూడడానికి ఒకేవిధంగా ఉన్నాయి. రెండింటి మధ్య ఏమాత్రం తేడా కనిపించలేదు.

అయోమయంగా చూస్తున్న రాజును, "ఖడ్గాన్ని నీ విలువైన ఆస్తిగా ఇప్పుడేకదా చెప్పావు? నీ సొంత ఆస్తినే గుర్తుపట్టలేవా?" అని అడిగాడు. ఆ తరవాత ఒక ఖడ్గాన్ని నీళ్ళలోకి విసిరి, రెండవ ఖడ్గాన్ని ఆయన చేతికిచ్చాడు. అదే రాజు ఖడ్గం!

రాజు అవాక్కయి చూస్తూ ఉండిపోయాడు. దేన్నయినా సిరే, మనుషులు తమ సొంతంగా భావించడం ఎంత మూర్ఖత్వమో ఆయనకు అప్పుడు అర్థమయింది. ఒంటి మీద జానెడు బట్ట కూడా లేకపోయినప్పటికీ, నిజమైన ఈ యోగికి అందుబాటులో లేనిది ఏదీ లేదన్న సత్యం కూడా బహుశా ఆయన గ్రహించి ఉంటాడు!

–(ఎం.డి)

చందమామ క్విజ్ - 6 (జూలై '06) విజేతలకు అభినందనలు

1. బి. వి. నరసింహారావు, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530 020 (ఆం.ప్ర)
2. షిహెచ్. భానుదేవ్, ధారావారితోట, ఒంగోలు - 523 001 (ఆం.ప్ర)
3. జి. విష్ణుసాయిప్రియ, అనంతపురం జిల్లా - 515 741 (ఆం.ప్ర)
4. ఎం. ప్రత్యూష, ఫతేఖాన్ పేట, నెల్లూరు - 524 003 (ఆం.ప్ర)
5. బి. శివసాయికుమార్, ఉప్పల్, హైదరాబాద్ - 500 039 (ఆం.ప్ర)

చందమామ క్విజ్-6 సమాధానాలు

1. కొరియా దేశమిరాజు.
   అనుభవం నేర్పిన పాఠం.
2. అస్సాంలోని డిగ్బాయ్ లో.
3. పిదునాల్గు గపయ్యేట.
4. గోదావరి.
5. అక్టోబర్ 16.
6. పెర్షియా (ఇప్పటి ఇరాన్)
7. బద్రుద్దీన తియాబ్జీ.
8. మంచికి మంచి, చెడుకు చెడు!
   (గుజరాత జానపద కథ)



పాములుపట్టే రాజు

మహాంద్రమితి రాజ్యంలో, సిర్పవరం అనే గ్రామం ఉండేది. ఆ గ్రామంలో సాంబన్న అనే పాములు పట్టేవాడు ఉండేవాడు. పాము కాటుకు చికిత్స చేయడంలో కూడా అతడికి మంచి పేరుండేది.

సాంబన్నకు లేకలేక ఒక కొడుకు పుట్టాడు. సాంబన్న వాడికి నాగరాజు అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగాడు. సాంబన్న భార్యకు మహా జాతకాలపిచ్చి. ఆమె ఒకసారి కొడుకు జాతకం, ఆ గ్రామంలో పేరుమోసిన ఒక జ్యోతిష్కుడికి చూపించింది.

ఆ జాతకాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి చూసిన జ్యోతిష్కుడు సంభ్రమాశ్చర్యాలతో సాంబన్న దంపతులకు, ''ఔరా, ఏమిటీ వింత! మీ కొడుక్కు రాజయోగం ఉంది,'' అని చెప్పాడు.


''రాజయోగమా! హాస్యాలు మాని అసలు సంగతి చెప్పండి, సాములూ,'' అన్నాడు సాంబన్న.

''హాస్యం కాదురా, సాంబూ. నిజమే చెబుతున్నాను. నీ కొడుకు రాజయ్యాక, నన్ను మరిచిపోకు,'' అన్నాడు జ్యోతిష్కుడు, జాతక పత్రాన్ని కళ్ళకద్దుకుని సాంబన్న చేతికిస్తూ.

ఆ మాటలతో సాంబన్నకు, కొడుకు రాజయోగం పట్ల కొంత నమ్మకం కలిగింది. జ్యోతిష్కుడు చెప్పినట్టు కొడుకు రాజైతే, చదువురాకపోవడం బాగుండదని, నాగరాజును బడిలో చేర్పించాడు.

నాగరాజు పదేళ్ళ వయసు వాడయ్యాడు. వాడికీ కూడా తండ్రిలాగే పాములు పట్టడంలో మంచి ఒడుపు, నేర్పు చాలా సహజంగా అలవడ్డాయి. చదువులో కూడా నాగరాజు మిగతా పిల్లలకంటే ముందుండేవాడు. తమకంటే నాగరాజు బాగా చదువుతాడన్న అక్కసుతో, వాడి రాజయోగం గురించి విన్న బడిపిల్లలు, వాణ్ణి పాములు పట్టేరాజు అని గేలిచేసేవారు.

ఎస్. శివనాగేశ్వరరావు



నాగరాజు యుక్తవయస్కుడయ్యే నాటికి సోంబన్న వృద్ధుడయ్యాడు. అప్పటికే నాగరాజు అన్నిరకాల సర్పాల గురించీ, వాటి విషాల విరుగుడుల గురించీ తండ్రి నుంచి క్షుణ్ణంగా నేర్చుకున్నాడు. పాము కాటుకు వాడిచ్చే మందుకు తిరుగుండేది కాదు. జ్యోతిష్కుడు చెప్పినట్లు తన కొడుకు రాజైతే చూసి చనిపోవాలని సోంబన్న ఆశపడుతూండేవాడు. ఆ ఘడియ ఎంతకూ రాలేదు. నాగరాజుకు పెళ్ళీడు వచ్చింది. అయినా, పెళ్ళి చేయడానికి సోంబన్నకు మనసొప్పలేదు. వాడు రాజయ్యాక పెళ్ళంటే, ఆ వేడుక చూడ ముచ్చటగా, ఘనంగా జరుగుతుందని భావించాడు సోంబన్న. కానీ జ్యోతిష్కుడి సలహా అడుగుదామంటే అయన కాలంచేసి సంవత్సరమైంది.

అంతలో అనుకోని సంఘటన ఒకటి జరిగింది. రాజుగారి సైనికుడొకడు గుర్రం మీద సర్పవరం గ్రామవీధిలోంచి వెళ్తుండగా, చూడక నాగరాజు అడ్డంగా వచ్చాడు. రాజ సైనికుడు అతణ్ణి, "ఎవడ్రా నువ్వు! మందమతివా? పొగరుబోతువా?" అంటూ గట్టిగా మందలించాడు. అది విన్న గ్రామస్థుడొకడు సైనికుడితో, "మా నాగరాజుతో మర్యాదగా మసులుకో! అతడు కాబోయే రాజు," అని హెచ్చరికగా అన్నాడు.

రాజ సైనికుడు వాళ్ళిద్దరి కేసి వింతగా చూసి ముందుకు సాగిపోయాడు. ఐతే, ఒక పది రోజుల తర్వాత, కొందరు సైనికులు గ్రామానికి వచ్చి, నాగరాజును వెంటబెట్టుకుని మహారాజు విజయవర్ధనుడి వద్దకు తీసుకుపోయారు.

ఈ విషయమై గ్రామంలో రకరకాల పుకార్లు వ్యాపించాయి. "కాబోయే రాజు అని చెప్పుకుంటున్న విషయం రాజుగారికి తెలిస్తే ఊరుకుంటాడా? తలతీయించడానికే పిలిపించి ఉంటాడు!" అని గ్రామంలో కొందరు గుసగుసలాడుకున్నారు.

అది విన్న సోంబన్న కాళీమాత గుడికి వెళ్ళి, "తల్లీ! నా కొడుకు రాజు కాకపోయినా చింతలేదు. వాడికేహానీ కలగకుండా చల్లగా చూడు," అని ప్రార్థించాడు.

ఐతే, రాజు విజయవర్ధనుడు, తన కుమార్తె నాగమాంబతో నాగరాజు వివాహం ప్రకటించాడు. అది విన్న రాజ్య ప్రజలందరూ పాములు పట్టేవాడితో రాజకుమార్తె వివాహమా? అని ఆశ్చర్యపోయారు.


నెల గడిచేసిరికి రాజకువూ రికీ, నాగ రాజుకూ వివాహిం ఘనంగా జరిగింది. నాగరాజు తల్లిదండ్రు లకు రాజవు ర్యాదలు జరిగాల్ళు .

ఒక రోజు రాత్రి నాగరాజు, రాకువూ రి హింసితూ లికా తల్పం వీ ద ఆదవు రిచి నిద్రి స్తుండగా, నాగరాజుకు పావు బు సికొట్టిన సివ్వడి వినిపీంచింది. అతడు తటాలు న కళ్ళు తెరిచి చూ డగా, పిడగ విప్పీన సిర్పం ఒకటి రాకుమారిని సమీపిస్తున్నది. వెంటనే, నాగరాజు తల్పందిగి సిర్పంతోక పిట్టు కుని గిరగిరా తిప్పీ గట్టిగా నేలకేసీ కొట్టాడు . సిర్పం గిలగిలా కొట్టు కుని కొంతాుపిటికి ప్రాణం విడిచింది.

ఆ వు రు ˊణం రాకువూ రి నిద్రలేచి, తనకు తప్పీన ప్రివూ దాన్ని గ్ర రించి నాగరాజు చెప్పగా విని, అతడి ధైర్య సాహసాలను ఎంతగానో వె చ్చుకున్నది. ˊణాల వీ ద ఈ వార్త తెలిసీన రాజు విజయు వర్ధను డు సింతో షింతో అక్కడికి వచ్చి నాగరాజును ఆప్యా యు ంగా కౌగలించు కుని, ''నాయు నా! నా ఒక్కగానొక్క కుమార్తెకు ప్రాణభిక్ష పెట్టావు,'' అని, అసలు రాకుమార్తెను, నాగరాజు కిచ్చి ఏకారణం వల్ల వివాహిం జరిపివలసీవచ్చిందో వివరించాడు :

విజయు వర్ధను డి తాతగారైన అజయవర్ధ ను డు , వూచాంద్రమిట రాజ్యాన్ని ప్రిజారంజ కంగా చాలా కాలం పాలించి, వార్ధక్యదశలో కువూ రు డు జయు వర్ధను డికి రాజ్యాభిషేకం చేసీ, శేషజీవితాన్ని దైవచింతనలో గడిపేం దు కు, అరణ్యంలోని ఒకానొక వు ని ఆశ్ర వు ంలో స్థిరపిడ్డాడు .

ఇది జరిగిన కొన్నాళ్ళకు, జయు వర్ధను డు అడవికి వేటకు పొల్ళు , అక్కడ పావు



కాటు కు గురై మరణించాడు. దానితో విజయ వర్ధను ఢు వృూచాంద్రపిుఠికి రాజైన ఆరు సింవత్సరాలకు రాణి ఒక చక్కని ఆడబిడ్డకు తల్లి అయ్యి ంది.

అరణ్యంలోని ఆశ్రవు ంలో మున్న తాతగారి నుంచి బిడ్డకు ఆశీస్సులు పొందేందు కు విజయు వర్ధను ఢు, ఆయు నమాటు న్న ఆశ్ర వూ నికి వెళ్ళాడు.

అజయు వర్ధను ఢు వు నవు రాలిని చూ సీ ఉలిక్కి పిడ్డాఢు. కళ్ళు వూ సి కుని కొంత ాుపిుథ్యానంలో గడిపి, ఆ తరవాత విజయు వర్ధను డితో, ''నీ తండ్రికిలాగే నీ కుమార్తెకూ సిర్పగండం ఉంది. అయ్యి నా, ఈ శిశు వుకు నాగవూ ంబ అసిెుబర్ల పేట్టి నాగదేవతకు నిత్యపూ జలు నిర్వహించు. గండం తొలగి పొయ్యి వు ంచి జర్ల గు తు ంది. అంతేగాక, బిడ్డయ్యు క్తవయు సు క్రాలైనాక, భర్త ఎంపికలో కూడా తగు జాగ్రత్త తీసు కో. అతఢు సిర్ప భీతిలేనివాడూ, ధైర్యసాహసాలు కలవాడూ అయ్యి మాడడం అవసిరం,'' అని అన్నాఢు.

రాజకుమార్తెకు యు క్తవయు సు వచ్చాక, విజయు వర్ధను ఢు సిర్పగండం గు రించి ఆలో చిస్తూనే వివాహప్రయు త్నాలు తలపేట్టాఢు. ఎందర్ల రాజకువూ ర్ల లన్ల చూ సీనా ఒక్కర్లూ త ప్తికరంగా తోచలేదు. అటు వంటి సిపు యు ంలో సిర్పవరం గ్రావు స్థు లు తవు గ్రావు ం వాడైన నాగరాజును, కాబోయే రాజుగా చెప్పు కోవడం విన్న విజయు వర్ధను ఢు, నాగరాజున్ల పిలిపించి అతడి గు రించి తెలు సు కున్నాఢు. రాకువూ రి నాగవూ ంబ జాతకం, నాగరాజు జాతకంతో అతికినట్ల్లు సిరిపొయ్యి ంది. పైగా నాగరాజుకు విషసిర్పాలను పిట్టడంలోనూ, వాటికాటు కు చికిత్స చేయు డంలోనూ వు ంచి ప్రావీణ్యంవున్నదని తెలు సు కున్నాఢు. ఇదంతా దైవసంకల్పంగా భావించిన రాజు విజయు వర్ధను ఢు సింతోషింగా, నాగరాజుతో తన కుమార్తె వివాహం జరిపించాఢు.

బాగా వయు సు పేైబడిన తర్వాత రాజు విజయు వర్ధను ఢు, నాగరాజుకు, నాగరాజవర్ధను ఢు అని నామకరణం చేసి అత్యంత వైభవంగా రాజ్యాభిషేకం జరిపించాఢు. ఐతే, సిర్పవరం గ్రావు స్థు లు వూ త్రం నాగరాజున్ల పావు లు పిట్టే రాజు అంటూ ము చ్చటగా పిలు చు కునేవార్ల.



చందమామ క్విజ్ - 8

Co-sponsored by
Infosys FOUNDATION,
Bangalore

అన్నీ సరైన సమాధానాలు
రాసిన ఒకరికి బహుమతి
రూ. 250లు.*


ఈ క్విజ్‌లో అడిగే ప్రశ్నలన్నీ 2005 జనవరి–డిసెంబర్ మధ్య వెలువడిన చందమామ సంచికలలోని కథలు, శీర్షికల నుంచే ఉంటాయి. చదివినవి జ్ఞాపకం ఉంటే వీటన్నిటికీ సమాధానాలు వెంటనే స్ఫురిస్తాయి. లేకుంటే పన్నెండు సంచికలను పక్కన పెట్టుకుని తిరగేస్తే ఇట్టే తెలిసిపోతాయి. కనుగొనడం కూడా చాలా సరదాగా ఉంటుంది.

*సరైన సమాధానాలు రాసినవారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్టయితే బహుమతి మొత్తం డ్రా ద్వారా తీసిన ఐదుగురికి సమానంగా పంచబడుతుంది.

మీరు చేయవలసిందేమంటే : 1. సమాధానాలు రాయండి. 2. మీ పేరు, వయస్సు (16 ఏళ్ళలోపు ఉండాలి), పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామా రాయండి. 3. ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే పాల్గొనాలి. 4. చందాదారు అయితే, ఆ నంబర్ రాయండి. 5. కవరు మీద చందమామ క్విజ్–8 అని రాసి, చందమామ పూర్తి చిరునామా రాసి మాకు పంపండి. 6. సెప్టెంబర్ నెలాఖరులోగా మీ ఎంట్రీ మాకు అందాలి. 7. నవంబర్ నెల సంచికలో ఫలితాలు వెలువడతాయి.

1. ఒక మానవుడికీ, దేవతకూ మధ్య సంతోషంగా ఆరంభమైన పరిచయం, ఆ మనిషి దుస్సాహసం, దుందుడుకు స్వభావం కారణంగా విషాదంగా ముగిసిన విదేశీ పురాగాథ ఏది? ఆ మనిషి ఎవరు? దేవత పేరేమిటి?
2. 2050 నాటికి భారతదేశ జనాభా దాదాపు ఎంత ఉంటుందో చెప్పగలరా?
3. "యోగ్యత లేనివారికి సాయపడడానికి మించిన పాపం మరొకటి లేదు," అని పిశాచానికి బుద్ధి చెప్పిన ఇల్లాలి పేరేమిటి? ఏ కథలో వస్తుంది?
4. చంద్రగుప్త విక్రమాదిత్యుడి (క్రీ.శ. 375 413) కాలంలో మనదేశాన్ని పర్యటించిన చీనా యాత్రికుడు ఎవరు?
5. 'పోలో' ఆట మూలాలు మనదేశంలోని ఒక రాష్ట్రంలో ఉన్నట్టు చెబుతారు. అది ఏది?
6. సుఖంగా జీవించాలంటే శ్రమించడానికి మించిన మార్గం లేదన్న సత్యాన్ని తెలియజేసే కథ పేరేమిటి?

7. ఈ చిత్రం ఏ కథలో చోటు చేసుకున్నది?



సాహితీ కదంబం

శారద నిర్ణయం

గంగాపురంలోని భూషయ్య, పార్వతమ్మల ఏకైక సంతానం శారద. ఏలోటూ లేని పెద్ద రైతు కుటుంబం వారిది. ఉన్నంతలో పదిమందికీ సాయపడే గుణం ఆ కుటుంబానిది.

పెళ్ళీడు కొచ్చిన శారద చాలా తెలివిగల అమ్మాయి. గ్రామంలో ఎవరికైనా ఏదైనా సమస్య ఎదురైతే, శారద చిటికెలో పరిష్కరించేది. ఆమెను చూసి తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు.

శారద పెళ్ళి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. భూషయ్య పెళ్ళిళ్ళ సూరయ్యకు కబురు చేయగానే అతడు వచ్చాడు. సంచీలో నుంచి రెండు ఛాయా చిత్రాలు తీసి భూషయ్యకు అందించాడు. అందులోని మొదటి చిత్రాన్ని



చూపిస్తూ, ''అయ్యా, ఈ అబ్బాయి పేరు చంద్రం. రామాపురం ఇతనిది. తల్లిదండ్రులకు ఒక్కడే సంతానం. పేరుకు తగ్గట్టు, స్వచ్ఛమైన, మచ్చలేని చందమామ వంటివాడు. ఇక ఆస్తులంటారా. తిండికీ, బట్టకూ లోటు ఉండదు. వీరింటివాకిలి ఎప్పుడూ పదిమందితో కళకళలాడుతూ ఉంటుంది,'' అన్నాడు సూరయ్య.

ఆ తరవాత రెండవ చిత్రాన్ని చూపుతూ, ''ఇతడి పేరు భాస్కరం. ఊరు శంఖవరం. మేఘాలతో ఆకాశం ముసురుకున్నా అందరికీ కనిపించే మధ్యాహ్నం సూర్యుడు లాంటివాడు. సూర్యుడైనా పడమర అస్తమిస్తాడు గాని, ఇతగాడు అస్తమించని సూర్యుడంటే నమ్మండి. ఇక ఆస్తుల విషయానికి వస్తే చంద్రంకన్నా నాలుగు రెట్లు ఎక్కువ. ఇతడూ ఇంటికి ఒక్కడే వారసుడు,'' అన్నాడు.

నాలుగు రోజుల తరవాత తమ నిర్ణయం చెబుతామని, సూరయ్యను పంపేసి, ఆ రాత్రే శారద అభిప్రాయం అడిగాడు భూషయ్య.

శారద కొంతసేపు ఆలోచించి, ''నేను చంద్రంనే పెళ్ళిచేసుకుంటాను,'' అన్నది.

''అదేంటి తల్లీ, ఆస్తిపాస్తులలో చంద్రం కంటే నాలుగు రెట్లు అధికంగా ఉన్న భాస్కరంతోనే నువ్వు సుఖపడగలవనుకుంటాను,'' అన్నది తల్లి పార్వతమ్మ. భూషయ్య కూడా భార్యను సమర్థించాడు.

''మీరు ఆస్తిపాస్తులే చూశారు గాని, సూరయ్య మాటలను అసలు విన్నట్టు లేదు,'' అన్నది శారద.



''ఏమోమరి.సుబ్బరయ్య మాటల్లోని తిరకాసు నీకే తెలియాలి, ఇంతకూ అదేంటి?'' అని అడిగాడు భూషయ్య.

''ఎన్నడూ అస్తమించని సూర్యుడు లాంటి వాడు భాస్కరం అని సుబ్బరయ్య అన్నారు కదా? అంటే, అతడు మహా కోపిష్ఠి అని భావం. అందరి మీదా పెత్తనం చెలాయించాలని చూస్తాడు. మబ్బులు ముసిరినా వెలిగేఘటం అంటే, భాస్కరం ఎవరి మాటా వినడని అర్థం, అలాంటి వ్యక్తితో ఎలా కాపురం చేయడం?'' అన్నది శారద.

''మరి చంద్రం సంగతేమిటి?'' అని అడిగాడు భూషయ్య.

''చంద్రుడికి స్వయం ప్రకాశం లేదు. సూర్యుడి కాంతిని స్వీకరించి చల్లని వెలుగులు విరజిమ్మేవాడే. అంటే, చంద్రం తల్లిదండ్రుల, పెద్దల సలహాలు తీసుకుని, బాగా ఆలోచించి ముందడుగు వేస్తాడన్న మాట. అతన్ని నేను పెళ్ళి చేసుకుంటే, నా సలహాలు కూడా తీసుకుంటాడు. కాపురంలో ఎలాంటి పొరపొచ్చాలకూ, గొడవలకూ తావుండదు. అందుకే చంద్రం గురించి స్వచ్ఛమైన మచ్చ లేని చందమామ లాంటివాడని సుబ్బరయ్య చెప్పారు. ఆ ఇంటి వాళ్ళందరూ కలుపుగోలుగా ఉంటారు గనకే, ఇంటివాకిలి ఎప్పుడూ పిదిమందితో కళకళలాడుతూ ఉంటుంది. ఎంత ఆస్తిపాస్తులున్నా తినేది ముద్దన్నమే. మనింటి వాతావరణమే చంద్రం కుటుంబంలో ఉంది. మానవీయ లక్షణాలున్న చంద్రం ఇంట్లో గంజైనా నాకు అమృతమే,'' అన్నది శారద దృఢంగా.


కూతురు వంక మెచ్చుకోలుగా చూశాడు భూషయ్య. కూతురి తెలివికి పార్వతమ్మ పొంగిపోయింది. శారద ఇష్టానుసారం చంద్రంతో వివాహం జరిపించారు.

– పి. వైష్ణవి, హైదరాబాద్ – 500 008



చరిత్ర పూర్వయుగపు చిత్రాలు

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు నలభై కి.మీ. దూరంలో ఉన్న భీమ్ బెట్కా, అక్కడి దాదాపు 600 పైచిలుకు గుహలలో కనిపించే కుడ్య చిత్రాల కారణంగా చాలా ప్రసిద్ధిగాంచింది. భూగ్రహం మీద మానవ జీవితాన్ని చిత్రించే అతిప్రాచీనమైన చిత్రాలలో భీమ్‌బెట్కాలోని చిత్రాలు ముఖ్యమైనవని చెబుతారు. దాదాపు లక్ష సంవత్సరాలనాటి ఈ చిత్రాలు -అవి మానవ చిత్రాలైనా, జంతు మరి-పక్షుల చిత్రాలైనా సరళ రేఖలతో, వృత్తాలతో, త్రికోణాలతో, చతురస్రాలతో, బహుభుజాల ఆకారాలతో రూపాలు నిర్దిష్టంగా చిత్రించబడి ఉండడం చూపరులకు ఆనందాశ్చర్యాలు కలిగిస్తాయి. వేటాడడం నుంచి వ్యవసాయం, కుటుంబం అంటూ మానవజాతి పరిణామ క్రమాన్ని ఈ చిత్రాలు తెలియజేస్తాయి. స్త్రీపురుషులు ఒకరినొకరు చేతులు పట్టుకుని నృత్యంచేయడం, ఊరేగింపులు, ఉత్సవాలు జరుపుకోవడం మొదలైన దృశ్యాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఎన్నో ప్రత్యేక విశేషాలు గల భీమ్ బెట్కా గుహలనూ, కుడ్య చిత్రాలనూ ఇటీవలే అంటే దాదాపు యాభై సంవత్సరాలనాడే కనుగొనడం మరో వింతవిశేషం!





సుందరం కోరిక

రామాపురం రామాలయంలో అర్చకుడుగా పనిచేస్తున్నాడు రంగనాథం. అతడి భార్య జానకి. వాళ్ళకు పెళ్ళయిన పదేళ్ళకు కొడుకు పుట్టాడు. వాడికి సుందరం అని పేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచుకోసాగారు.


సుందరానికి బాల్యం నుంచి తగని తిండి పిచ్చి. గుడినైవేద్యం–చక్రపొంగలి, పులిహోర, దద్ధోజనం లాంటివి, సగంపైగా తనే చెల్లువేసేవాడు. దానితో శరీరంతో పాటు బద్ధకం కూడా పెరిగి, ఏ పనీ చేసేవాడు కాదు. వాడికి గుడిలో పూజాది కార్యాలకు అవసరం అయిన మంత్రాలు నేర్పాలని, రంగనాథం ఎంతగానో ప్రయత్నించాడు. కాని, సుందరానికి నోరు తిరిగేది కాదు. క్రమంగా వాడు ఇరవై ఏళ్ళవాడయినా, శరీరమయితే లావెక్కిందిగాని, దానికి తగ్గ ధైర్యం వాడిలో కరువయింది. తన నీడను చూసి తనే భయపడేంతపిరికి భయస్థుడుగా తయారయ్యాడు. ‘‘ఒరే, సుందరం! ఇలా అయితే, నా తర్వాత నువ్వు ఆలయ పూజారివి కాలేవు నీ బతుకెలా సాగేను?’’ అని వాపోయేవాడు రంగనాథం.

అలాంటిసమయాల్లో సుందరం, ‘‘నాన్నా, మన ఊళ్ళో మిఠాయి దుకాణం లేదు. మన ఇంటి వీధి అరుగు మీద అద్దాల మిఠాయి కొట్టు పెట్టించు. అందులో హాయిగా కాలు మీద కాలు వేసుకుని వ్యాపారం నడుపుతూ వందలు సంపాయించగలను,’’ అనేవాడు.

ఒకసారి వాడు ఇలా అన్నప్పుడు, రంగనాథం చిరాకు పడుతూ, ‘‘ఒరే, నువ్వే ఆ దిక్కుమాలిన మిఠాయి దుకాణానికి పెట్టుబడి కావాలి. నీ చిన్నమేనత్త పెళ్ళి బాధ్యత, నా నెత్తినవుంది. నా మాట విని ఇప్పటికైనా, మనసు పెట్టి నాలుగు మంత్రాలు నేర్చుకో. ఆ కోదండ రాముడే నీకింత కూడు పెడతాడు,’’ అన్నాడు.

‘‘ఆ మంత్రాలు వల్లెవేయడం, ఈ జన్మలో నాకు సాధ్యం కాదు. నేను పుట్టు భయస్థుణ్ణని, నువ్వూ నేర్పచూసిన, హను

‘‘తంపు’’



మన చాలీసా కంఠస్థం చేయడానికే, నాకు పదేళ్ళు పట్టింది," అన్నాడు సుందరం.

ఇలాంటి పరిస్థితుల్లో, రంగనాథం చెల్లెలి పెళ్ళి కుదిరింది. రంగనాథం పట్నం వెళ్ళి, చెల్లెలి పెళ్ళి కోసం పది చీరలు కొన్నాడు. అతడు చీరల మూటతో దుకాణం నుంచి బయటకు రాగానే, దారిన పోతున్న బంధువొకాయన రంగనాథానికి తమ దూరపు చుట్టపు చావు కబురు చెప్పాడు. వెంటనే రంగనాథం చీరల మూటను దుకాణం యజమానికిచ్చి, "ఇప్పుడే బంధువొకాయన కాలం చేసిన కబురు విన్నాను. ఆయన కుటుంబాన్ని పరామర్శించి రావాలి. చీరల మూట తర్వాత తీసుకెళతాను," అని చెప్పి దాపులనున్న బంధువుల గ్రామానికి బయల్దేరాడు. అక్కడ శవయాత్రలో పాల్గొని, చీకటి పడుతూండగా ఇంటికి తిరిగి వచ్చిన రంగనాథానికి జ్వరం ముంచుకు వచ్చింది. అది మర్నాటికి కూడా తగ్గకపోయే సరికి ఆయన సుందరాన్ని పిలిచి సంగతి చెప్పి, "ఆ బట్టల మూట తీసుకుని చీకటి పడకుండా ఇల్లు చేరు. దారిలో దొంగల భయం, జాగ్రత్త!" అని హెచ్చరించి, బాడుగ బండి ఖర్చుకు వాడికి పాతిక రూపాయలిచ్చాడు.

సుందరం సాయంకాలానికల్లా పట్నం చేరి, బట్టల దుకాణం దగ్గరకు వెళ్ళాడు. దుకాణం యజమాని వాణ్ణి చూస్తూనే చిన్నగా నవ్వి, "మీ నాన్న కొన్న చీరలమూట కోసం వచ్చావా?" అంటూ మూటను సుందరానికిస్తూ, "అన్నీ ఖరీదైన చీరలు జాగ్రత్తగా తీసుకుపో," అంటూ హెచ్చరించాడు.

సుందరం మూట తలమీద పెట్టుకుని బయల్దేరాడు. వాడికి వీధిలో ఒక పెద్ద మిఠాయి దుకాణం కనిపించడంతో వాడు, "బాడుగ బండివాడికి, ఏ ఇరవయ్యో, పాతికో డబ్బివ్వడం పరమ దండగ. ఆ డబ్బుతో రకరకాల మిఠాయిలు కొనుక్కుని తింటూ హాయిగా ఇల్లు చేరొచ్చు," అనుకున్నాడు.

అనుకున్నట్టే వాడు మిఠాయిలు కొని తింటూ నడక సాగించాడు. కనుచీకటి వేళ వాడు అడవి దారి చేరేసరికి, గుబురు చింత చెట్టుకింద కూర్చుని కబుర్లాడుకుంటున్న ఐదు ఆడదయ్యాలు చక్కని మానవరూపాలు ధరించి, చప్పట్లు వేసి సుందరాన్ని పిలిచారు.

సుందరం భయపడిపోతూ అటుకేసి చూసి, "దొంగలనుకున్నాను, కాదు. దొంగలంటే మగవాళ్ళే కదా? వీళ్ళు ఆడవాళ్ళు,"

అనుకునేంతలో, దయ్యాలు అతణ్ణి సమీపించి, "మేం బంధు మిత్రింటి పెళ్ళికి పోతూ దారితప్పాం. ఆ తల మీద మూట ఏమిటి?" అని అడిగాయి.

"ఇవి మా చినమేనత్త పెళ్ళి చీరలు," అన్నాడు సుందరం ధీమాగా.

"అలాగా! చీరలు ఎంత అందంగా ఉన్నాయో ఒకసారి చూడనీ," అంటూ దయ్యాలు, మూటను పట్టుకుని కిందికి దించాయి.

సుందరం చప్పున వంగి అందుబాటులో ఉన్న ఒక ఎండుకట్టెను తీసుకుని, "చూస్తుంటే మీరు ఆడదారి దొంగల్లా ఉన్నారు, జాగ్రత్త!" అంటూ కట్టెను పైకెత్తాడు.

అంతలో ఒక దయ్యం వాడికి చిన్న సంచీని ఇస్తూ, "ఇందులో నూటపదహారు బంగారు కాసులున్నాయి. పెళ్ళి చదివింపులకని తీసుకుపోతున్నాం. ఎలాగూ ముహూర్తానికి అక్కడికి చేరలేంగనక, వాటిని నువ్వే ఉంచుకో. చీరలు ఎంచక్కా ఉన్నాయో ఒకసారి చూడనీ," అన్నది.

బంగారు కాసులనగానే సుందరం కళ్ళు మెరిశాయి. వాడు చప్పున నేల మీద కూర్చుని వాటిని లెక్కపెట్టసాగాడు. రెండు మూడు నిమిషాలు జరిగేసరికి, వాడికి దయ్యాల వింత నవ్వులు వినిపించాయి. వాడు తల ఎత్తి చూశాడు. దయ్యాలు మూట విప్పి చీరలను అటూ ఇటూ తిప్పి చూస్తూ, సింగారించుకోబోతున్నాయి.

సుందరానికి అప్పుడు ఒక అనుమానం వచ్చి, ఎక్కడలేని భయం కలిగింది. ఒకవేళ ఇవి దయ్యాలేమో అనుకుంటూ వాడు పెద్దగా గొంతెత్తి, హనుమాన చాలీసా చదవడం ప్రారంభించాడు. అంతే! మరుక్షణం దయ్యాలు చీరలను అక్కడే వదిలి, కీచు కీచుమంటూ చింతచెట్ల మీదికి ఎగిరిపోయినై.

సుందరం నిబ్బరంగా హనుమాన చాలీసా చదువుతూనే చీరలన్నీ తిరిగి మూటగట్టి, దయ్యాలిచ్చిన బంగారు కాసులతో తెలతెల వారుతూ ఉండగా ఇంటికి తిరిగి వచ్చాడు.

ఈ విధంగా–పిశాచాల పుణ్యాన, సుందరం అత్త పెళ్ళి అనుకున్న దానికన్నా ఘనంగా జరిగిపోయింది. అంతేకాదు; రంగనాథం ఇంటి అరుగు మీద సుందరంకోసం అద్దాలతో అందమైన మిఠాయి దుకాణం కూడా వెలిసి వాడి కోరిక తీరింది.



బీహారు జానపద కథ

దొంగ సన్యాసి!

రాజభవనం సమీపంలోని బ్రహ్మాండమైన వు ౖరివ ´ం కిందికి ఒకనాడ్రు ఒకసిన్యాసీ వచ్చి చేరాడు. అందమైన యువకుడిలా మంచి తేజస్సుతో ఉన్న ఆ సన్యాసి, చెట్టుకింద పిద్మాసినం వేసి కూ్కార్చుని వుూ సీన కళ్ళ తెరవకుండా ఉదయు ం వు ంచిసాయు ంకాలం దాకా ధ్యానంలో గడుపిసాగాడ్రు . ఆ దారిగ్ర ండా వెళ్ళే ప్రజలు కొందర్రు అతనికేసీ వింతగా



చూసీ వెళ్ళిపోయేవారు. మరికొందరు అతని వు ందు కాస్సెపికూర్చుని, దణ్ణం పేట్టుకుని లేచి వెళ్ళిపోయేవారు. ఇంకా కొందరు అతని వు ందు చిల్లర డబ్బులు వేసి వెళ్ళేవారు.


రాత్రి చాలా పొద్దుపొయ్యా క అతని 'శిష్యులు' వచ్చేవార్రు . సిన్యాసీ వాళ్ళ తెచ్చిన దాన్ని తిని తిన్నగా వారితో కలిసీ దొంగతనాలకు బయ్రు ల్రు దేరేవాడ్రు . తెల్లవారేసిరికి వచ్చి యు థాప్రికారం చెట్టు కిందికి చేరేవాడ్రు .

కొన్ని రోజులు గడిచాయి . ఆ సిన్యాసీ సింగతి తెలిసీ రాజు అతన్ని చూ డడానికి వెళ్ళాడు. ''వు హాత్మా! తవు దర్శనానికి వు హా రాజుగార్రు వచ్చార్రు ,'' అన్నార్రు అంగర´ కులు . సన్యాసి మెల్లగా కళ్ళు తెరిచి, ''దీర్ఘా యు ష్మాన భవ!'' అని రాజున్ర దీవించాడ్రు .

''వు హాత్మా, తవు ర్రు నా భవనానికి వచ్చి నట్టయి తే, సికల సిదు పాయ్యా ల్రా సివు కూర్రు స్తాన్రు . ప్రిశాంతంగా ధ్యానం చేసి కో వచ్చు,'' అన్నాడ్రు రాజు.

''నా శిష్యులన్ర కూడా నాతో అన్ర వు తించి నట్టయి తే, సింతోషింగా వస్తాన్రు ,'' అంటూ సిన్యాసీ కళ్ళ వుూ సి కున్నాడ్రు .

రాజు భవనానికి తిరిగి వచ్చి, భవన ప్రాంగణంలోనే అప్పటికప్పుడే ఒక అంద



మైన కుటీరం నిర్మింపజేసి, భటుల ద్వారా సిన్యాసీకి తెలియజేశాడు .

వ్రూ డోరోజు సాయు ంకాలం వు గ్నరు శిష్యులతో సిన్యాసీ రాజభవనానికి వచ్చాడు . భవన ద్వారం వద్ద నిలబడి సిన్యాసీకి సాద రంగా స్వాగతం పలికిన, రాజుగారి ప్రధాన అంగర ˘కుడు –సిన్యాసీ, ఆయు న శిష్యులు రాజప్రాంగణం నుంచి వెలుపలికి వెళ్ళడా నికీ, లోపలికి రావడానికి ఏ సివు యు ంలోగాని అభ్యంతరం చెప్పకూడదని కాపలా భటు లకు స్రూ చనలిచ్చాడు .

వు రు నాడు తెల్లవారగానే రాజు సిన్యాసీ దర్శనానికి వెళ్ళాడు. సన్యాసి ధ్యానంలో కూర్చుని ఉన్నాడు . ఒక శిష్యుడు వెళ్ళి ఆయు న భుజాలను మెల్లగా స్పృశించాడు. సిన్యాసీ నెమ్మదిగా కళ్ళు తెరిచాడు.

''వు హాత్మా, ఈ కుటీరం తవు కు స˘క ర్యంగా ఉందను కుంటాను ,'' అన్నాడు రాజు వినయు ంగా.

''స˘కర్యంగా ఉంది నాయనా! నీకేమైనా కోరిక ఉంటే చెప్పు, తీరుస్తాను,'' అన్నాడు సిన్యాసీ.

''నా తదనంతరం సింహాసనాన్ని అధిష్ఠించ డానికి నాకు కువూ రు ణ్ణి ప్రసాదించండి స్వావీు ,'' అన్నాడు రాజు.

''నీ మొరను దేవుడు ఆలకించాడు!'' అన్నాడు సిన్యాసీ చేతు లెత్తి ఆశీర్వదిస్తూ.

రాజు భవనానికి తిరిగి వెళ్ళగానే, ప్రధాన అంగర ˘కుణ్ణి పిలిచి, సిన్యాసీకి భవన వంట శాల న ుంచి ఆహారం పంపివు ని సెలహా ఇచ్చాడు . అయి తే, పంపిన ఆహారాన్ని సిన్యాసీ అలాగే తిప్పి పంపుశాడని సాయు ంకాలనికి రాజుకు తెలియు వచ్చింది. అన్నాహారాలు వు ట్టు కోకుండా గడిపు అద్భుతశక్తి సిన్యాసీకి ఉన్నట్టు రాజు భావించాడు .

వు హారాజు అంతటివారే సిన్యాసీకి, భవ నంలో కుటీరం ఏర్పాటు చేశారని తెలియు డంతో, నగర ప్రజలు సిన్యాసీ దర్శనానికి రాసాగారు . ఆఖరికి రాజుగారి ఏకైక కుమార్తె యు వరాణి వూ ళవికకు కూడా, సిన్యాసీని దర్శించి, తనకు కాబోయే భర్తను గు రించి తెలు సు కోవాలనే కుతూ హలం కలిగింది.



తెల్లవారితే పిండగ కావడంతో పిరిచారిక లందర్రూ భవనాన్ని అలంకరించడంలో నివు గ్నులైఉన్నారు. ఇదే సరైన సమయుం అని భావించినయ్తు వరాణి అర్ధరాత్రి సివు య ంలో గ ట్టు చప్పిడు కాకుండా తన అంతఃమిఖం న ంచి వెలుపలికి వచ్చింది. నెమ్మదిగా సన్యాసి ఉన్న కుటీరం కేసి నడిచింది. గుండెవేగంగా కొట్టుకుంటూ ండగా సిన్యాసీకి ఎదు ర గా వెళ్ళి నిలబడింది. సన్యాసి ఆమె కేసి తేరి పార చూసి, ''రాజభవనం న ంచే కదా వస్తి

న్నామూ'' అని అడిగాడ్త. ''అవమ్త. నేను య్తు వ రాణి వూ ళవికన ,'' అన్నది య్తు వరాణి.

''చాలా సింతోషం! ఏం వరం కోరివచ్చామా అందాల రాశీ?'' అన్నాడు సిన్యాసీ.

''నన్ను ఏ య్తు వరాజు వివాహివూ డగ లడో తెలు సు కోవాలన్న కుతూ హలంతో వచ్చాన ,'' అన్నది య్తు వరాణి.

సిన్యాసీ కొద్ది ాణాలు కళ్ళ వూ సు కుని తెరిచి, ''నీకు భర్త కాదగిన అందం నాకు లేదా? న మ్మావివాహివూ డగానేయ్తు వరాజున్నై పోతాను కదా!'' అంటూ నవ్వుతూ ఆమె చేయ్తి పిట్టుకోబోయూ డు.

య్తు వరాణి దిగ్భ్రాంతి చెందింది. అప రాత్రి వేళ ఇక్కడికి రావడం పేద్ద పొరబాటు గా భావించింది. వేగంగా వెలుపలికి వచ్చింది.

''య్తు వరాణీ! ఆగ ! నీ కాబోయే వర డ్ణి చూ పిస్తాన . అగు, వెళ్ళకు,'' అంటూ సిన్యాసీ ఆమెను ఆపడానికి ప్రయత్నించాడు. ఆమె ఆగకపోయే సిరికి, చేతికిఅందినమెడిపళ్ళాన్ని తీసీ ఆమె కాళ్ళకు అడ్డంగా విసీరాడు.

య్తు వరాణి ఒక ణం ఆగింది. కాలికేదో బలంగా తగిలి గాయమైనట్టు గ్రహించింది. బాధను భరిస్తూ ఉర కులతో, పిర గ లతో అంతఃమిఖం చేరి, ''ఎవర్రూ చూ డలేద ! బతికి పోయూ న , భగవంతు డా,'' అను కుంటూ కాలికేసీ చూ సు కుంది. లోత్యైనగాయ్త ం న ంచి నెత్తురు కార తోంది. గాయూ నికి పిసిర వు ంద వేసుకుని వెళ్ళి పడుకున్నది.

వు ర వాడు ఉదయ్త ం రాజు సిన్యాసీని

చూ డడానికి వెళ్ళినప్పుడు అతడు కోపంగా కనిపించాడు . ''ఏం జరిగింది మహాత్మా, ఈ కుటీరం సౌకర్యంగా లేదా?'' అని అడిగాడు రాజు వినయంగా.

సన్యాసీ రాజుకేసీ కోపంగా చూస్తూ, ''నీ భవనంలో దుష్ట ఆత్మ సంచరిస్తున్నది,'' అన్నాడు .

''దుష్టఆత్మా? అది ఎలాంటిది మహాత్మా?'' అని అడిగాడు రాజు కంగారుగా.

''అర్ధరాత్రి సమయంలో ఒక అందమైన యువతి రూపంలో వచ్చి నాకు ధ్యానభంగం కలిగించింది. ఆమె కాలిని గాయపరచి తరిమేశాను ,'' అన్నాడు సన్యాసీ.

''అలా చేసిందెవరో కనుగొని తగిన విధంగా శిక్షిస్తాను ,'' అని మాట ఇచ్చి, రాజు తన భవనానికి తిరిగి వెళ్ళాడు.

రాజు అప్పటికప్పుడే కాపలా భటులను పిలిచి, గతరాత్రి రాజభవనంలోకి ప్రవేశించిన వారిలో ఒక యువతి ఉన్నదా అని ద్వారం దగ్గరి కాపలాభటులను విచారించి తెలుసుకున్నాడు . అలా ఎవరూ రాలేదని తెలిసింది. అంటే రాజభవనం నుంచే ఎవరో వెళ్ళి ఉండాలి! రాణిగారి పరిచారికలు గాని, యువరాణిగాని వెళ్ళి ఉండాలి. ఇలా ఆలోచించిన రాజు, యువరాణి పరిచారికలను పిలిచి, ''మీరు యువరాణి కాలి మీద గాయం ఏదైనా చూశారా?'' అని అడిగాడు . ''అవును ప్రభూ, యువరాణి ఎడమ కాలి మడమ వద్ద గాయం ఉంది. నడవ లేకుండా ఉన్నారు . ఉద్యానవనంలో తిరుగుతూ ఉండగా ఏదో చెట్టు కొమ్మ విరిగి పడినట్టు యువరాణిగారు చెప్పారు. అయినా, యువరాణిగారెప్పుడూ ఒంటరిగా ఉద్యానవనవిహారానికి వెళ్ళలేదు,'' అన్నారు పరిచారికలు .

''సరే, మీరీ సంగతి రాణిగారికిగాని, యువరాణికిగాని చెప్పకండి,'' అని చెప్పి రాజు వారిని పంపించాడు .

రాజుగారి మనసులో ఏదో అనుమానం తలెత్తింది. సన్యాసీ చర్యల మీదా, అతడి శిష్యుల రాకపోకల మీదా నిఘా వేసి ఉంచమని కాపలాభటుల నాయకుణ్ణి ఆజ్ఞాపించాడు .





ఆ తరవాత తిన్నగా సన్యాసి బసచేసిన కుటీరం వద్దకు వెళ్ళాడు. అతడు కళ్ళు మూసుకుని ఉన్నప్పటికీ, రాజుగారి అడుగుల చప్పుడు విని, "ఎవరక్కడ?" అన్నాడు. రాజు సమాధానం ఇవ్వకపోయే సరికి, కళ్ళు తెరిచి చూసి చిన్నగా నవ్వుతూ, "తమరా ప్రభూ!" అన్నాడు. అతని సంబోధనలో తేడా ఉండడం రాజు గమనించాడు.

"ఆ దుష్ట ఆత్మను పట్టుకున్నారా?" అని అడిగాడు సన్యాసి.

"ఇంకా పట్టుకోలేదు గాని, ఆమె ఎవరన్నది గుర్తించాము. ఆమె కాలి గాయం నయం కాగానే ఇక్కడికి తీసుకువచ్చి శిక్షించగలం," అన్నాడు రాజు.

ఆ మాట వినగానే సన్యాసి తీవ్రమైన ఆందోళనకు గురయ్యాడు. శిష్యుణ్ణి పిలిచి నీళ్ళు తెమ్మని తాగాడు. ఆ తరవాత రాజు కేసి తిరిగి, "ప్రభూ, తమరు అనుమతిస్తే కాస్సేపు విశ్రాంతి తీసుకుంటాను," అన్నాడు.

రాజుగారి అనుమానం మరింత బలపడింది. అయినా తగిన చర్య తీసుకోవడానికి మరి రెండు రోజులు ఆగి చూడడం మంచిదని నిర్ణయించాడు.

మర్నాడు తెల్లవారగానే, కాపలా భటుల నాయకుడు వచ్చి, "మహాప్రభూ, గతరాత్రి సన్యాసి కూడా కుటీరం నుంచి శిష్యులతో పాటు వెళ్ళి, తెల్లవారుతూండగా ఇప్పుడే వచ్చాడు," అన్నాడు. రాజు అతనితో పాటు కుటీరానికి బయలుదేరాడు.

సన్యాసి యథాప్రకారం కళ్ళు మూసుకుని కూర్చుని ఉన్నాడు. అడుగుల చప్పుడు వినగానే కళ్ళు తెరిచాడు. "నువ్వు చెప్పిన దుష్ట ఆత్మ కనిపించడం లేదని ఈ కాపలా భటుల నాయకుడు చెబుతున్నాడు! బహుశా రాత్రి నువ్వు లేని సమయంలో ఇక్కడికి వచ్చి ఉంటుందనుకుంటాను. ఇప్పుడు అతడు వెళ్ళి లోపల వెతికి చూస్తాడు. ఉంటే, పట్టుబడుతుంది. మరి నీ శిష్యులెక్కడ మహాత్మా?" అని అడిగాడు రాజు.

"వాళ్ళు నాకు ఆహార పానీయాలు

తీసుకు రావడానికి వెళ్ళారు," అన్నాడు సన్యాసి.

రాజు సన్యాసి ఎదుట కూర్చున్నాడు. రాజు తల పంకించగానే, కాపలా భటుల నాయకుడు కుటీరం లోపలికి వెళ్ళాడు. కొంత సేపయ్యాక ధగధగా మెరుస్తున్న బంగారు ఆభరణాలను, మణులు మాణిక్యాలను తీసుకువచ్చి, "ప్రభూ, లోపల ఎవరూ లేరు గాని, ఒక సంచీలో ఈ ఆభరణాలు లభించాయి," అంటూ వాటిని రాజు ముందు ఉంచాడు.


"గాయపడ్డాక, ఆ దుష్ట ఆత్మ వీటిని ఇక్కడ వదిలి వెళ్ళిందా?" అన్నాడు రాజు వ్యంగ్యంగా.

సన్యాసి నోట మాట రాలేదు. అదే సమయంలో ముగ్గురు శిష్యులు పెద్ద సంచీలతో లోపలికి అడుగు పెట్టారు. లోపల ఉన్నవి ఆహార పానీయాల్లా కనిపించలేదు. వారి వెనకనే కొందరు భటులు వచ్చారు. రాజు లేచి నిలబడి, "ఈ నలుగురినీ పెడరెక్కలు విరిచికట్టి కారాగారంలో వేయండి. వాళ్ళు దాచిన సొమ్మును ఇక్కడికి తీసుకురండి," అని భటులను ఆజ్ఞాపించాడు.

భటులు సన్యాసినీ, శిష్యులనూ అవతలికి లాక్కువెళ్ళేదాక రాజు ఊరుకుని, "ఆ సన్యాసి, శిష్యులు కరుడుగట్టిన దొంగలు. ప్రజలనుంచి దొంగిలించిన ధనాన్ని ఈ కుటీరంలో దాచారు. ఈ ధనాన్నీ, ఆభరణాలనూ పోగొట్టుకున్న వారికి తిరిగి అప్పగించాలి, ఇకపై ఇలాంటి దొంగసన్యాసుల పట్ల చాలా జాగ్రత్త వహించాలి!" అన్నాడు.

తన కుమార్తె మహాత్ముడని భావించి దర్శించడానికి వెళ్ళిన వాడు, ఒక దొంగ సన్యాసి అని ఆమెకు చెప్పడం ఎందుకులే అనుకుని రాజు ఆ రహస్యాన్ని తనలోనే దాచుకున్నాడు.





ఆశాపాతకుడు

కాశీరాజ్యాన్ని పాలించే బ్రహ్మదత్తుడికి ఇద్దరు కొడుకులు. తనకు అవసానకాలం సమీపించగానే, రాజు పెద్దవాడికి రాజ్యమిచ్చి, చిన్నవాడిని సేనాధిపతిగా చేశాడు. తండ్రి తదనంతరం జ్యేష్ఠుడి పట్టాభిషేకానికి ఏర్పాట్లు జరిగినై. తీరా గద్దెయెక్కే సమయాన అతడు, "నాకీ రాజ్యంతో పని లేదు. తమ్ముణ్ణి ఏలుకోనీ," అంటూ వైరాగ్యంలో పడ్డాడు.

అతడు కాశీరాజ్యం విడిచిపోయి, దూరాన ఉండే ఒక సామంతరాజ్యం చేరుకున్నాడు. అక్కడ ఒక ధనికుడి ఇంట కొలువు కుదుర్చుకుని, కాయకష్టంతో కాలక్షేపం చేయసాగాడు.

కొంతకాలానికి కాశీరాజ్యం నుంచి కొందరు ఉద్యోగులు భూములు తనిఖీచేసి పన్నులు విధించే పనిమీద ఆ రాజ్యానికి వచ్చారు. వారు ధనవంతుని ఇంట ఉన్న రాజకుమారుని ఆనవాలు పట్టి అతని పట్ల భక్తి చూపారు. ఈ సంగతి తెలియగానే, ఆ ధనవంతుడు రాజకుమారుని వద్దకు వచ్చి, "కాశీరాజైన మీ తమ్ముడికి లేఖ వ్రాసి, నాకు పన్నులు తగ్గేట్టు చూడవలసింది," అని కోరాడు. రాజకుమారుడు అలాగే రాశాడు. కాశీరాజు ఒప్పుకున్నాడు. ఇది వెల్లడికాగానే, గ్రామస్థులు అనేకమంది వచ్చి, తమకు కూడా భూమి పన్నులు తగ్గించమని రాజుగారికి వ్రాయమంటూ వేధించారు.

అందరి తరఫునా రాజకుమారుడు విజ్ఞాపనలు రాసి కాశీ రాజుకు పంపాడు. అందరికీ కోరిన ప్రకారం భూమి పన్నులు తగ్గినై.

నాటి నుంచీ ప్రజలు చెల్లించవలసిన పన్నులు తెచ్చి రాజకుమారునికే చెల్లించి, పుచ్చుకోమని వేడుకోసాగారు. రాజకుమారుడికి వైరాగ్యభావం పోయి, మళ్ళీ రాజ్యకాంక్ష అంకురించింది. ఐతే, వద్దన్న రాజ్యం ఇప్పుడెలా వస్తుంది?

క్రమక్రమంగా ఒక్కొక్క సామంతరాజ్యాన్నే వశం చేసుకుంటూ, ఈ మాట తమ్ముడికి తెలుపుతూ వచ్చాడు. కాశీ రాజైన అతని

తమ్ముడు అన్న మాటలలో దేనికీ కాదనలేదు. తరువాత కాశీరాజ్యాన్ని ఆక్రమిద్దామని అన్నకు ఆశపుట్టింది. నలుగురు పెద్దల్ని నియమించి, "రాజ్యం వశపరుస్తావా, యుద్ధం చేస్తావా?" అంటూ తమ్ముడికి రాయబారం పంపించాడు. "నాకు నీతో యుద్ధం వద్దు. కాశీ రాజ్యం నీదే, కనుక నీవే తీసుకోవడం న్యాయం," అని కబురు పంపాడు తమ్ముడు.


ఆ వెంటనే అన్న సింహాసనం అధిష్ఠించాడు. తమ్ముడు సేనాధిపతి పదవి అలంకరించాడు.

పెద్దవాడు రాజ్యం ఆక్రమించాడే కాని, ఈ ఒక్క రాజ్యంతో అతనికి తృప్తి లేకపోయింది. రాజ్యతృష్ణ మిక్కుటమైన కొద్దీ ఇంకొకటి, మరొకటి ఇలా ఎన్నో రాజ్యాలు జయించి తన రాజ్యానికి చేర్చుకోసాగాడు.

దేవేంద్రుడు భూలోక వ్యవహారాలన్నీ చర్చ చేస్తూ ఉండగా, కాశీరాజ్యం సంగతి వచ్చింది. ఈ విషయంలో ఊహిస్తే భూలోకానికి హాని కలిగేట్టు తోచింది. అందుచేత పెద్దవాడికి బుద్ధి చెప్పాలనుకున్న దేవేంద్రుడు ఒక యువకుడి రూపంలో రాజును దర్శించి, ఒక చిన్న రహస్యం చెప్పిపోదామని వచ్చానన్నాడు.

వెంటనే రాజు ఆ యువకుణ్ణి తన అంతఃపురంలోకి తీసుకుపోయాడు.

"రాజా! నా ఎరుకలో ఒక చోట మూడు మహానగరాలున్నవి. అవి సమస్త సిరిసంపదలతోనూ, గజ తురగ పదాతి బలాలతోనూ తులతూగుతున్నవి. వాటిని నా శక్తివల్ల నేనే జయించి నీకిస్తాను," అంటూ ప్రోత్సహించాడు యువకుడి వేషంలో ఉన్న దేవేంద్రుడు.



ఆశతో పరవశుడయ్యాడు రాజు. దేవేంద్రుడు అంతలో అదృశ్యమైపోయాడు.

రాజు యువకుని కోసం వెతికాడు. కనిపించకపోయేసరికి కలవరపడ్డాడు. ముఖ్యోద్యోగుల్ని పిలిపించి, "ఇప్పుడు వచ్చినతడు నాకు మూడు మహానగరాలను జయించి ఇస్తానన్నాడు. వెతికి పట్టండి," అన్నాడు.

వాళ్ళు వెళ్ళి నగరమంతా గాలించారు. యువకుడి జాడ లేదు. రాజుకు మతిపోయినట్టయింది. ఈ విచారం ముదిరి, మనోవ్యాధిగా పరిణమించి, రాజు మంచం పట్టాడు. ఎంతటి ఘనవైద్యులు వచ్చినా వ్యాధి కుదరలేదు.

ఇదే సమయాన, సమస్త శాస్త్రాలలోనూ ప్రవీణుడైన బోధిసత్వుడు తక్షశిల నుంచి ఇంటికి వచ్చాడు. రాజు సంగతి తెలిసి, కోటకు వెళ్ళి, "వ్యాధి నేను కుదురుస్తాను," అని కబురు చేశాడు.

లోపెలికి రవ్వు్మన్నాడ్రు రాజు, ''ఏవ్రీ బాధ ఏవ్వి టి?'' అని అడిగాడ్రు బోధిసిత్వ్వడ్రు.

అప్పుడ్రు రాజు ఆవేశంతో తనకు ఆనాడ్రు య్రు వకుడ్రు వ్రూ ఢ్రు వు హానగరాలు వాగ్దానం చేయ్రు డం దగ్గిర న్రు ంచీ జరిగిందంతా వివరంగా చెప్పాడు. ''అప్పటి న్రు ంచీ నాకీ జబ్బ్రు పిట్టు కొని పీడిస్తున్నది. కుదర్చగలవేమో చూడు,'' అన్నాడ్రు.

''రాజా! ఈ విధంగా వు నోవేదన పిడ్రు త్రూ మాటే ఆ వు హానగరాలన్రు జల్రు ంచటం సాధ్యవ్రు మత్రు ందా?'' అని ప్రిశ్నించాడ్రు బోధి సిత్వ్వడ్రు.

''సాధ్యంకాద్రు,'' అన్నాడ్రు రాజు.

''అంద్రు చేత విచారపిడి ఏవ్రీ లాభం లేద్రు. ఈ ప్రిపించంలో ప్రితి వస్తువ్ర కొంత కాలానికల్లా నశించిపోత్రు న్నదే కద!'' అని అడిగాడ్రు బోధిసిత్వ్వడ్రు.

రాజు, ''అవ్రున్రు,'' అన్నాడ్రు.

''ప్రితిజీవ్రుత్రా ప్రాణం పోవటంతో, దేహాన్ని సైతం ఇక్కడ వదిలి పోవలసిందేకద!'' అని వ్రు ళ్ళీ అడిగాడ్రు బోధిసిత్వ్వడ్రు. ఒప్పుకు న్నాడ్రు రాజు.

''కవ్రు క, రాజా! వ్రూ ఢ్రు కాద్రు, వ్రు ప్పిల్రు వు హానగరాల్రు సింపాదించినప్పటికీ, నీవూ ఎక్కువ స్రు ఖపిడేది లేద్రు. ఏదీ శాశ్వతం కాద్రు. ఆశ అనేది ఒక పేన్రు భూ తం. దానికి అంత్రు లేద్రు. ఆశకు వూ నవ్రుత్రు లొంగిన ప్పుడ్రు, ఇప్పుడ్రు నీకు పిట్టుకున్న లాగే, వు నోవ్యాధి పిట్టుకు వెడిస్తుంది. దీని వెడ తప్పించ్రు కోవాలంటే వు నస్రు లో కలిగేకోరి కలన్రు ఒక హిద్దులో ఉంచాలి, దాటనీయ్రు రాద్రు. చెప్పుకు సరిగా సరిపడేట్టు చర్మకారుడు ఎలా చర్మం కోస్తాడో, అలా జీవితంలో వు నకు ఉపయోగపడేటంత వరకే కోరికల్ని అతిశ ల్రు ంచ నీయ్రూ లి. హిద్దు దాట నిచ్చామో, ఆజ్యం పోసిన అగ్నిజ్వాలలాగా కోరికల్రు విజ ంభించి, ప్రమాదకరమ్రై జీవితాలను కబళించగలవ్రు'' అని చెప్పేసరికి, రాజుకు వు నశ్శాంతి కలిగి, క్రవ్రు ంగా వ్యాధి నయ్రు వ్రు ల్రు ంది.

రాజు కోరికపైన బోధిసత్వుడు మరెన్నో ధర్మబోధలు చేసి, జీవితాంతం వరకూ దేశికు డ్రు గా రాజ్యపాలనలో అవసరమైనసలహాలు ఇస్తూండేవాడ్రు.





రామాయణం

ఆ భార్యాభర్తల సంభాషణ అంతా వింటూ ఉండిన లక్ష్మణుడు, "అన్నా! నీవు అరణ్యానికి వెళ్ళటానికే నిశ్చయించినట్టయితే నేను కూడా వస్తున్నాను," అన్నాడు.


ఇందుకు రాముడు సమ్మతించక, "నీవూ, నేనూ కూడా వెళ్ళిపోతే మన తల్లులు కౌసల్యా సుమిత్రలు బొత్తిగా దిక్కులేని వాళ్ళవుతారు. వాళ్ళను కనిపెట్టుకుని ఉండు," అన్నాడు.

లక్ష్మణుడు ఒప్పుకోలేదు. "నేను రాత్రీ, పగలూ నీకు కావలసిన పనులన్నీ చేస్తాను. నేను నీ వెంట వచ్చితీరాలి," అన్నాడు.

రాముడు సంతోషించి సరే నన్నాడు. వసిష్ఠుడి వద్ద ఉండే దివ్యాయుధాలు తీసుకు రమ్మని లక్ష్మణుణ్ణి పంపాడు. వాటిలో అక్షయ తూణీరాలూ, ధనుస్సులూ, దుర్భేద్యమైన కవచాలూ, బంగారు పూతగల రెండు కత్తులూ ఉన్నాయి. లక్ష్మణుడు వెళ్ళి, తాను అడవికి పోతున్న సంగతి తన మిత్రులందరికీ చెప్పి, వసిష్ఠుడి వద్దనున్న ఆయుధాలు తెచ్చాడు.

తరవాత రాముడు యాత్రాదానాలు చేశాడు. వసిష్ఠుడి కొడుకైన సుయజ్ఞుణ్ణి పిలిపించి, ఆయన భార్యకు సీతచేత ఆమె నగలూ, మంచమూ, పరుపులూ దానం చేయించి, తాను శత్రుంజయమనే ఏనుగునూ, అనేక ఇతర ఏనుగులనూ ఇచ్చి పంపాడు. అగస్త్య కౌశికులనే బ్రాహ్మణులకూ, కౌసల్యను ఆశ్రయించుకుని ఉన్న ఒక వృద్ధ వేద పండితుడికీ, దశరథుడికి ఇష్టుడైన చిత్రరథుడనే సారథికీ, బ్రహ్మచారులకూ అంతులేని గోవులూ, బంగారమూ, బట్టలూ దానం చేశాడు.

అయోధ్యకు సమీపంగా అరణ్యంలో ఒక ముసలి బ్రాహ్మణుడుండేవాడు. ఆయన పేరు త్రిజటుడు. ఆయనకు గంపెడు



పిల్లలూ , పిఠ చు భార్యా ఉన్నారు . అయ న పిరిగ ఏరు కునీ, కందవ్రూ లాలు తమ్మాకునీ సింసారం నెట్టుకొస్తున్నాడు.

రావు ఢ యా త్రాదానాలు చేస్తున్న వూ ట ఎలాగో తెలిసీ త్రిజటు డ , చిరిగిన పైబట్ట కప్పుకుని రావు డి వద్దకు వచ్చి, ''రాజమిత్రా, నేను బదవాణ్ణి. చాలావు ంది బిడ్డలు గల వాణ్ణి. ఇంత కాలంగా పిరిగ ఏరు కు బతు కు తు న్నాం. నన్ను కటాాంచు ,'' అన్నాడు .

రావు డాయ నతో, ''అయ్యా, నీమనీ బలం కొద్దీ కర్ర ఎసి రు . అది ఎంత దూ రాన పడ్డ త్తం దో అంత బార్ర నగోమఠ నిస్తాను ,'' అన్నాడ .

త్రిజటు డు నడు వు బిగించి, ఒక కర్ర తీసి కుని గిరగిరా తిప్పి విసిరే సిరికి, అది సిరయ్యూ నది అవతలి గట్టున వెళ్ళి పడింది.

రావు డ త్రిజటు ణ్ణి అప్యాయ ంగా కౌగ లించు కుని, ''అయ్యా, నమ్మాల కన్నాను , కోప్పిడ వద్దు. నీ తపశ్శక్తి ఎంతో తెలు సి కుందావు నిపించింది. అన్నప్రకారం గోమఠ నివ్వటవే గాకఇంకేవు న్నా కావాలన్నా ఇస్తాను ,'' అన్నాడ . త్రిజటు డ రావు ణ్ణి దీవించి అవఠ వు ందలను తోలుకుని తన ఆశ్రమానికి వెళ్ళి పొయూ డు .


ఈవిధంగా దానాలతో ఆబాలగోపాలాన్నీ త ప్తి పిరచి రావు డు సెతా ల ్మణు లతో తండ్రి నగరు కు బయ లు దేరాడు . వారు వు గ్ర రూ వీధులవెంబడి పోతుంటే మేడల వీ ది నుంచీ, మిద్దెల మీది నుంచీ చూసే వారు లు బాధతో రకరకాలు గా తవు లో తాము వూ ట్లాడు కున్నారు .

''చూ డండ్రా, రావు డు కాలినడకను భార్యనూ , తమ్ముణ్ణీ వెంటబెట్టుకుని ఎలా పొతు న్నాడో! కాకపొతే నా ఈ దశరథు డికేదో అయ్యి ంది. ఎంత దు ర్మార్గ డైన కొడు కున్నైనా రాజ్యైవాడు అడవఠకు పింపిడు గదా, బంగా రంలాటి రావు ణ్ణిఅడవికి పింపిస్తున్నాడే! వు న వు ందరవ్రూ కుటు ంబాలతో సిహా రావు డి వెంట పొతే సిరిపొతు ంది!''

వారు లు అను కునేఈ వూ టలన్నీ వింటూ సెతారావు ల ్మణు లు దశరథు డి నగరు చేరి, సి వు ంత్రు డి ద్వారా తావు అయ నను చూ డవచ్చినట్టు రాజుకు కబు రు చేశారు .

దశరథు డ సెతా రావు ల ్మణు లను పిల్చు కురవ్మని సి వు ంత్రు డితో అన్నాడు .

చేతు లు జోడించి వచ్చే రావు డు కన బడగానే రావు డి కెదు రు పొబోయి వు ధ్య దారిలోనే పిడిపొయూ డు . అయ నను ఎత్తి పాన్పు పైపిడు కోబెట్టారు .




స్పృహివచ్చి దశరథు ధు కళ్ళు తెరవగానే రావు ధ్రు, "వు హారాజా, నేను దండకారణ్యానికి పొతు న్నాను. వీ ర్ు ప్రిబు మాగనక వీ అను వు తి కోసం వచ్చాను. నేనెంత చెప్పినా వినక సెతాల క్ష్మణు లు నా వెంట బయలు దేరారు. వారి వనవాసానికి కూడా అను వు తి ఇవ్వండి," అన్నాధు.

దశరథు ధ్రు రావు డితో, "నాయ్న నా, రావూ! కైకేయికి వరవి చ్చి నేను వూ సిపొయ్యా న్ను. నీమానా ఆనతి అతిక్రవి ంచి పిట్టాభిషికం చేసి కో!" అన్నాధు.

"వీ ర్ు అసిత్యదోషిం కట్టు కోకండి. అడవికి పొవటానికి నాకేవీ అభ్యంతరం లేదు. పిధ్నాలు గేళ్ళా ్ళ వనవాసిం చేసీ వు ళ్ళీ వీ దగ్గరికి వస్తాను," అన్నాధు రావు ధు.

"వీ ర్ు ఇవాళే వెళ్ళాలని ఏవి టి? ఈ రాత్రికి ఇక్కడ ఉండి నా వల్ల వీ కు కావలి సీనవన్నీ పొంది, ఈ ఒక్క రాత్రీ వు వ్మ్మల్నందరినీ సింతోషి పేట్టి, రేపిాఉదయ్ ం అరణ్యానికి బయ్ లు దేరవచ్చు," అన్నాధ్ర దశరథు ధు.

"తండ్రీ, వూ కోరికలన్నీ వీ ర్ు తీర్చినట్టే భావించి మమ్మల్ని వెళ్ళ నివ్వండి. మాకు మీ ఆశీర్వాదం ఇచ్చి సింతోషింగా పింపిండి. అరణ్యంలో వూ కేవీ కష్టాలు ండమాఅనేక పిర్వతాల్ూ, సిరస్సులూ, వింతల్ూ చూ స్తాం," అన్నాధ్ర రావు ధ్ర. రావు డడవికి పొత్ర స్నందు కు దశరథు ధు పొందే సింతాపిం చూ సీ సి వు ంత్రు ధు పిట్టరాని ఆగ్రహిం వచ్చిన వాడై, కైకేయితో, "దుష్టురాలా! నిన్ను ప్రాణం కన్న ఎక్కువగా చూ సి కునే వు హారాజు కింత శోకం తెచ్చిపెట్టావే, నీ వింకేమి చెయ్యలేవు? నీ వాలకం చూస్తు భర్తను చంపిఊనేదానివి గానూ, వంశనాశనం కలిగించే దానివిగానూ కనిపీస్తున్నామా అందరిలోకీ పెద్ద కొడుకైన రావు ధు పిట్టాభిషికం చేసి కోవటానికి నీ అభ్యంతరవే వి టి? భరతు ధు రాజ్యం చేస్తే వే వు ంతా ఇక్కడ ఉంటావు ను కుంటు న్నావా? అయోధ్యలో ఒక్క బ్రాహ్మేధ్ర ంటాడా? ఎంధు కు చేస్తున్నావీ పాడుపని? మొత్తానికి ఆ తల్లి కూతు రనిపీంచు కున్నామానీ తండ్రి అయ్ు న అశ్వపితికి ఒక వు నీశ్వర్ు ధు ఒక అపూర్వమైన శక్తి ఇచ్చాధు. దానితో ఆయ్ు న పిశు పి్యాధు ల భాషిలన్నీ నేర్చుకున్నాధు. ఒకనాడాయ్ు న వు ంచం వీ ద పిధు కుని ఉండగా జ ంభవు నే ఒక చీవు ఏదో అనే సిరికి అయ్ు న పికపికా నవ్వాధ్ర. అది చూ సీ వీ అవ్మ, ఎంధు కు నవ్వావో చెప్పు అన్నది. ఎంధు కు నవ్వానో చెబితే నేను చచ్చిపోతాన



న్నాడు మీ తండ్రి. నువ్వా చస్తావో, బతుకుతావో నాకు తెలీదు; నన్ను చూసి నవ్వలేదని నాకేమిటి నమ్మకం? అందుచేత నవ్విన కారణం చెప్పాలిసిందే నన్నది మీ అమ్మ. అప్పుడు మీ నాన్న తనకు వరమిచ్చిన ముని దగ్గిరికి పోయి ఆయన సలహా అడిగాడు. నీ భార్య చచ్చిగీ పెట్టినా చెప్పకు అన్నాడు ముని. అప్పుడు మీ నాన్న మీ అమ్మను వెళ్ళగొట్టి సుఖంగా ఉన్నాడు. నీ ధోరణి కూడా అలాగే ఉంది. తండ్రిని విడిచి రాముడు అడవికి వెళ్ళాడో గొప్ప ఆపద కలిగి తీరుతుంది. అందుచేత నీ వక్రబుద్ధి మాని రాముడి పట్టాభిషేకానికి ఒప్పుకో!'' అని హితమూ చెప్పాడు.

ఈ మాటలకు కైక సిగ్గుపడలేదు సరికదా, చలించను కూడా లేదు. దశరథుడు మాత్రం సుమంత్రుడితో, ''రాముడి వెంట అడవికి చతురంగ బలాలనూ, విశేషమైన ధనాన్నీ, అందగత్తెలైన స్త్రీలనూ, సింబారాలతో వర్తకులనూ పంపించు. బళ్ళు కూడా వెంట ఇచ్చి పంపించు. రాముడికి రాజ్యం లేదన్న లోపం ఏమాత్రం తెలియకుండా చూడు,'' అన్నాడు.

సుమంత్రుడి శాపనార్థాలకు చలించని కైకేయి ఈ మాటలు విని తెల్లబోయి, బెదిరి, గొంతు అర్చుకుపోయి, ''మహారాజా, అయోధ్యను పాడుబెట్టి అందరూ వెళ్ళిపోతే భరతుడు పాలించడు!'' అన్నది.

''ఓసీ దుర్మార్గురాలా! నా మీద మొయ్యరానంత బరువు మోపేసింది చాలక, ఈ కొరడా దెబ్బలు కూడా ఏమిటి? ఇదంతా ఆ వరాల లోనే చేర్చి అడగక పోయావా?'' అన్నాడు దశరథుడు కోపింగా.

కైకేయి అంతకన్న హెచ్చు కోపంతో, ''అది వేరే అడగాలా ఏమిటి? అరణ్యానికి పొమ్మంటే అన్నీ విడిచిపెట్టి పోవటం కాదా? మీ పూర్వీకుడు సగర చక్రవర్తి తన పెద్ద కొడుకైన అసమంజుణ్ణి వెళ్ళగొట్టినప్పుడు వాడి వెనకగా సైన్యాన్ని పంపాడా?'' అని అడిగింది.

ఈ మాట విని సిద్ధార్థుడనే మంత్రి, ''అమ్మా, అసమంజుడి మాట ఇక్కడ దేనికి? వాడు పరమ దుష్టుడు. వాడు వీధుల్లో ఆడుకునే పిల్లలను తీసుకుపోయి సరయూ నదిలో పడేసి ఆనందించే పాపాత్ముడు. అందుచేత పౌరులు కడుపుమంటతో రాజువద్దకు వెళ్ళి, 'అయ్యా, తమరు అసమంజుణ్ణి వెళ్ళగొడతారా, మమ్మల్ని దేశం విడిచి వెళ్ళిపొమ్మన్నారా? ఏదో ఒకటి తేల్చి చెప్పండి!' అని అడగగా సగర మహారాజు జనద్రోహి అయిన

తనకొడు కునూ, వాడి భార్యనూ, పరివారాన్నీ వెళ్ళగొట్టి, వాణ్ణి తిరిగి రాజ్యంలో అడు గు పెట్టనివ్వ వద్దని కట్టుదిట్టం చేశాడు. జనద్రోహి అసివు ంజుడికీ జనప్రియుడైన రాముడికీ సాపిత్యం చెప్పావే!'' అన్నాడు.

ఈ మాటలకు కైక చలించక పోవటం చూసి దశరథు డు, ''ఓసీ పాపాత్మురాలా! నిన్ను చూస్తే నీకు హితం తల కెక్కేటట్టు లేదు. నేను కూడా రాము డి వెంట అడవికి పోతాను. నీవు, భరతు డూ సు ఖంగా రాజ్య ము లండి,'' అన్నాడు.

ఈ సింభాషణ అంతా వింటు న్న రాము డు తండ్రితో, ''మ హారాజా, అన్ని సు ఖాలూ విడిచి, అడవిలో కందమూ లాలు తినబోయే నా వెంట సేన కూడా దేనికి? ఏనుగును దానం చేసి కట్టు తాడు దగ్గిర లోభించే పద్ధతి మా నండి. మా కు నారబట్టలూ, గు ంపిలు తవ్వకునే పరికరాలూ, ఒక బు ట్టా ఇప్పిం చండి, చాలు,'' అన్నాడు.

మా నాభిమా నాలు విడిచిపెట్టిన కైకేయి, ''ఇదు గో, నారబట్టలు తెప్పిస్తున్నాను,'' అంటూ వచ్చింది. రామ లక్ష్మణు లు తమ పై లి వస్త్రాలు విప్పేసి, తండ్రి ఎదటనే నారబట్టలు ధరిం చారు. సెతకు మా త్రం అవి ఎలా కట్టుకోవాలో తెలియ క రాము డి కేసి చూ సింది. తరవాత ఒక బట్ట మెడకు చుట్టుకుని, మరొకటి చేత పట్టుకుని, సిగ్గుతో తల వంచి నిలబడింది. అప్పుడు రాముడు ఆమె వద్దకు వెళ్ళి, ఆమె చేతిలో ఉన్న నారచీరె పైన దానిని చుట్టాడు.

ఇది చూ సి దశరథు డి భార్యలు కన్నీరు కారుస్తూ, ''నాయ నా, నీమాతండ్రిమా ట



ప్రకారం అడవికి వెళ్ళదలిచావు, వద్దన్నా మా నమాకాని సెతను కూడా ఎందు కు తీసు కు పోతావు? ఆమె వనవాసం చెయ్య లేదు. మా వద్దవిడిచిపెట్టివెళ్ళు. నీకు బదు లు గా ఆమె ను చూ సు కుంటూ ఉంటాం,'' అన్నారు.

ఈలోపల వసిష్ఠుడు సీతకు నారచీరెలి స్తున్న కైకేయితో, ''గుణ హీను రాలా, నీ సాహసానికి అంతు లేకుండా ఉన్నదే. సెత అడవికి వెళ్ళవలసిన అవసరమేమున్నది? రాము డి కోసం సిద్ధం చేసిన పట్టాభిషేకం ఆమెకు జరిపి రాజ్యం పాలించేటట్టు చేయ వచ్చు, తెలుసా? సీత ఈ నార చీరెలు కట్ట వలసిన అవసరం లేదు సరే కదా, ఆమె తన వెంట వాహనాలూ, వస్తు మాలూ, పరిచారి కలూ, సిము స్త్రీమూ తీసు కు పోవచ్చును. భరతు డు సింతోషిస్తాడని నీమాచేసిన ఈ దు ర్మార్గం అతనికి ఎంత మా త్రమూ రు చిం

చద్రు . అతను దశరథు డి కొడు కే అయి తే, తన తం(డి వ్యథకు కారణమైన రాము వనవాసానికి ఎంత మా త్రమూ సిమ్మతించడ !'' అన్నాడు .

చు ట్టూ ఉన్నవార , ''ఛీ,ఛీ!'' అన కోవటం దశరథు డు విన్నాడు . ఆయ న సెతను చూ సీ, ''సు కుమా రి, చిన్న పిల్ల! ఆ సెత ము నిపిత్ని లాగా నారచీరె గట్టి ఎలా వెలవెల పోతున్నదో చూ డండి! ఆమె నారచీరెలు కట్టటానికి వీల్లేదు ,'' అన్నాడు .

రాము డు బయ లు దేరే ప్రయ త్నంలో తండ్రికి అప్పగింతలు చెప్పి, తన తల్లి అయిన కౌసిల్యను కాపాడమ ని కోరాడు . దశరథు డు సు మ ంత్రు డితో, ''మ ంచి గు ర్రాలను పూ న్చిన మే ల్మైన రథంలో వీళ్ళ నెక్కించి, నగరం బయ ట అరణ్యంలో విడిచి పేట్టిరా!'' అన్నాడు . ధనాధికారిని పిలిచి, ''పద్నాలు గేళ్ళ పాటు సెతకు సరిపోయే మేలైన చీరెలూ, నగలూ తీసు కురా,'' అని ఆజ్ఞాపించాడు .

సెత పెళ్ళికి పోతు న్నదానిలాగా వికసిం చిన ము ఖంతో తన కోసం తెచ్చిన నగలు పేట్టు కుంటూ ంటే కౌసిల్య ఆమెను ఆలిం గనం చేసు కుని, ''సెతా, నీ భర్త పేదవాడై పోయి నాడని వనవాసి కాలంలో అశ్రద్ధగా చూ డకమ్మా!'' అంటూ నీతిబోధ చేసింది.

రాము డు తల్లి దండ్రు లకు ప్రద క్షిణ నమ స్కారం చేసి, తల్లితో, ''అమ్మా, దిగు లు పడక తండ్రిగారిని కనిపెట్టు కుని ఉండు . పద్నాలు గేళ్ళంటే ఎంత? కన్ను మూ సి తెరిచే సరికి గడిచిపోతాయి ,'' అన్నాడు .

ల క్ష్మణు డు కూడా తల్లి దండ్రు లకు మొక్కి తన తల్లి అయి న సు మి త్ర వద్ద సెలవు తీసు కున్నాడు . ఆమె, ''లక్ష్మణా, ఇక నీకు రాము డే తండ్రి, సెతే తల్లి, అరణ్యమే అయో ధ్య! అన్నను ఆపదరాకుండా చూ సు కో, నాయ నా!'' అని చెప్పింది.

ము గ్గురూ బయ టికి వచ్చారు . పెళ్ళి కూతు రు లాగా అలంకరించు కున్న సెత తాను వనవాసం వెళుతున్నాననే చింత కొంచె మైనా లేకుండా, ముందుగా రథమెక్కి కూచు న్నది. తరవాత రాము ల క్ష్మణు లెక్కి కూచు న్నార . సు మ ంత్రు డు రథంలో సెతకు దశరథు డిచ్చిన వస్త్రాభరణాలూ , ఆయు ధాలూ , కవ చాలూ , చిన్న గు నపమూ , బు ట్టా ఉంచాడు . రథం కదిలింది.





రాజకుమార్తెలు

కర్మషి రు రాజన్లు న బోపిదేవుడికి వు గ పీల్లలు లేరు. ఇద్దరు కుమార్తెలు మాత్రం ఉన్నార్ర. వార్ర కవలపీల్లలు. కాని వారిలో ఒకతె తెల్లనిది. ఆమె పేరు శ్వేత. రెండవ పిల్ల నల్లనిది. ఆమోబర్ర క ష్ణి. రంగ్ర లో తేడా ఉన్నా, ఇద్దర్రూ ఒకే పోలిక. ఇద్దర్ర పీల్లల్రూ చాలా గారాబంగా పేరిగి పిదేళ్ళ వయ్ర సి గల వాళ్ళయ్రా ్యర్ర.

ఒకనాడ్ర శ్వేతా, క ష్ణా ఉద్యానంలో నడ్ర స్ర్తూండగా, ఒక చెట్టు మీది నుంచి ఒక పక్షి గ్రూ డ్ర వాళ్ళ కాళ్ళవ్రు ంద్ర పిడింది. వాళ్ళ్ర బెదిరిపోల్రు, పేద్ద పేట్ర్ర న ఏడవసాగార్ర. అది విని పిరిచారకుల్ర పిరిగెత్ర్తుత్రూ వచ్చి, పి ి గ్రూ డ్ర చూశారు. అందులో రెండ్ర గ్ర డ్ల ఉన్నాల్ర. పిరిచారకుల్ర ఆ గ్రూ టిని గ్ర డ్లతో సిహా మల్లెపొదలలో పారేసి, రాజకుమార్తెలను రాజభవనంలోకి తీస్రి కుపోయ్రా ర్ర.

కాని భయంతో రాజకుమార్తెలకు జ్వరం తగిలింది. ఆస్థానవైద్ర్యల చికిత్సలతో ఆ జ్వరం ఏవ్రూ త్రం తగ్గలేద్ర. ఒక రాత్రి రాజుకు ఒక విచిత్రమైనకల వచ్చింది. ఆ కలలో రాజు తన ఉద్యానవనంలో ఒక పించరంగ్ర ల పి ిని చ్రూ శాడ్ర. ఆ పి ి వ్ర న్ర ష్యభాషిలో రాజుతో ఇలా అన్నది:

"రాజా, నేన్ర దేవతా పి ిని. నేన్ర ఈ తోటలో ఒక చెట్టుమీద గూడుకట్టి, అందులో రెండు గ్ర డ్ల పేట్టాన్ర. వాటిని పోదిగి పీల్ల లన్ర చేసి, నీ కుమార్తెలకు బహ్రూ వ్రూ నంగా ఇద్దావ్ర న్ర కున్నాన్ర. కాని, వ్ర్రూ డ్ర ల్ర్యన నీ పిరిచారకుల్ర ఆ గ్ర డ్లన్ర వ్ర ల్లెపోదలలో పారేశార్ర."

"నేన్ర ఇప్పుడే ఆ గ్ర డ్లన్ర వెదికి తెప్పి స్తాన్ర," అన్నాడ్ర రాజు.

"అది ఇప్పుడ్ర సాధ్యం కాద్ర. అవి చిట్లటవ్ర్రూ; వాటి న్ర ంచి పీల్లల్ర బయ్ర టికి వచ్చి ఎగిరి పోవటవ్ర్రూ జరిగింది. అవి ఇప్పుడ్ర నీ రాజ్యంలో పిడవ్ర టగా ఉన్న కొండశిఖరం వ్రీ ద ఉంట్ర న్నాల్ర. న్ర వ్వా



స్వయంగా ఆ శిఖరం ఎక్కి, వాటిని తీసుకు వచ్చి, వాటికి ఇంపైగా ఉండే ఆహారం పేట్టాలి. అవి తృప్తిపడితే నీకు రెండు గుడ్లు ఇస్తాయి. అయిదేళ్ళ అనంతరం ఆ గుడ్లు వజ్రాలుగా మారిపోతాయి. కొండశిఖరం ఎక్కి ఆ పక్షులను నువ్వు రాజభవనానికి తీసుకురాగానే నీ పిల్లల జ్వరం తగ్గిపోతుంది,'' అన్నది పక్షి.

''ఆ కొండశిఖరం నిటారుగా ఉంటుంది. దాన్ని ఎక్కటం అసాధ్యం. ఆ శిఖరం మీదికి ఎవరూ, ఎన్నడూ ఎక్కి ఉండలేదు,'' అన్నాడు రాజు.

''నువ్వు ఎలా ఎక్కుతావో నాకు తెలీదు. కాని నువ్వు ఆ పక్షులను తెచ్చేదాకా నీ పిల్లల జ్వరం ఎలాంటి చికిత్సలు చేసినా తగ్గదు. ఇంకొకటి ఏమిటంటే, గుడ్లు వజ్రాలుగా మారినప్పుడు ఒకటి తెల్లగా ఉంటుంది, ఒకటి గులాబి రంగులో ఉంటుంది. శ్వేత, గులాబి రంగు గల వజ్రాన్ని తీసుకోవాలి. కృష్ణ, తెల్లని వజ్రాన్ని తీసుకోవాలి. అలా చెయ్యకపోతే ఇద్దరికీ ప్రమాదమే,'' అని చెప్పి పక్షి మాయమయింది.

బోపదేవుడు వెంటనే నిద్రలేచి, రాణికి తన కల గురించి చెప్పాడు.

మర్నాడు ఉదయం ఆయన తన మంత్రులను సమావేశపరిచి, వారితో తన కల గురించి చర్చించాడు. వాళ్ళు ఏమీ చెప్పలేకపోయారు. రాజు దేవాలయానికి వెళ్ళి దేవుణ్ణి ప్రార్థించాడు.


అకస్మాత్తుగా దేముడి విగ్రహం కింది నుంచి ఒక ఉడుము ఇవతలికి వచ్చి, గోడ మీదికి పాకి, మళ్ళీ గోడ దిగి, రాజుకు సమీపంగా వచ్చి నిలిచింది.

రాజపురోహితుడు రాజుతో, ''మహారాజా, దేముడు తమ పట్ల అనుగ్రహించి, తమకు సహాయంగా ఉడుమును పంపాడు,'' అన్నాడు.

''ఇది నాకు ఎలా సహాయపడుతుంది, శాస్త్రిగారూ?'' అన్నాడు రాజు.

''అదే చూపింది గద! కోటగోడలలాటివి ఎక్కటంలో ఉడుములాటిది మరొకటి లేదు. దాని పట్టు అమోఘం. దాని నడుముకు తాడు కట్టి కొండశిఖరం మీదికి పంపితే, ఆ తాడు పట్టుకుని మీరు నిశ్చింతగా పైకి ఎక్కవచ్చు,'' అన్నాడు రాజపురోహితుడు ఎంతో నమ్మకంతో.

ఎందుకైనా మంచిదని శిఖరం దిగువన బలమైనవలలు, రాజుగారు కిందపడితేదెబ్బ



తగలకుండా, ఏర్పాటు చేశారు. ఉడుముకు మంచి బలమైన తిండి పెట్టారు. ఒక రోజు ఉదయం రాజు తన ఖడ్గమూ, ఆహారమూ, నీరూ తీసుకుని సైనికులు వెంటరాగా కొండకు బయలుదేరాడు.

ఉడుము నడుముకు తేలికగానూ, దృఢంగానూ ఉండే తాడు కట్టి, శిఖరం మీదికి పంపారు. అది పైకి చేరగానే ఇద్దరు సైనికులు తాడును లాగి పట్టుకున్నారు. వెంటనే ఉడుము రాతిని కరుచుకున్నది. ఇద్దరూ పట్టి లాగినా ఉడుము తన పట్టు వదలలేదు. తరవాత రాజు దైవధ్యానం చేసుకుని ఆ తాడు పట్టుకుని పైకి ఎక్కి వెళ్ళాడు. దిగువన రాజుగారి మనుషులూ, రాణీ భయపడుతూ నిలబడి ఉన్నారు.

రాజు శిఖరం మీదికి చేరేసరికి సూర్యుడు అస్తమించి, పూర్ణచంద్రుడు ఉదయించాడు. రాజు తాడును ఉడుము నడుము నుంచి ఊడదీసి, దాని కొసను ఒక బలమైన కొండరాయికి బిగించాడు. చంద్రకాంతిలో ఆయనకు ఒక పొట్టి చెట్టు కనబడింది. దాన్ని సమీపించేటప్పుడు ఆయనకు దాని మీద రెండు పక్షులు కనిపించాయి. ఆ చెట్టు మొదలును ఒక రెండు తలల పాము చుట్టుకుని ఉండి, ఆయనను చూసి తన రెండు పడగలూ విప్పి, నోళ్ళు తెరిచి, కోరలు బయటపెట్టింది. రాజు తన కత్తితో బలంగా కొట్టి, పాము తలలు నరికేశాడు.

బోపిదేమటు చెట్టు మీది పక్షులనూ, ఉడుమునూ తీసుకుని శిఖరం దిగి కిందికి చేరేసరికి తెల్లవారవస్తున్నది. కింద ఉంచగానే, ఉడుము చిత్రంగా రెక్కలు పెంచుకుని, ఆకాశంలోకి ఎగిరిపోయింది. ఆయన పక్షులతో సహా ఇల్లు చేరుకునే సరికి రాజకుమార్తెలకు జ్వరం పోయింది. మర్నాడు పక్షులు రెండు గుడ్లు పెట్టి, మాయమైపోయాయి.

రాజు ఆ గుడ్లను ఒకవెండిబుట్టలో ఉంచి, దాన్ని ఇనపపెట్టెలో భద్రం చేయించాడు.

అల్లు దేళ్ళు గడిచాయి. శ్వేతా, కృష్ణా పెరిగి, పదహారేళ్ళవాళ్ళు అయ్యారు. రాజు ఇనపపెట్టె తెరవగానే దానినుంచి కాంతికిరణాలు వెలువడ్డాయి. గుడ్ల స్థానంలో రెండు వజ్రాలు ధగధగా మెరుస్తూ కనిపించాయి. ఒకటి తెల్లగా ఉన్నది. రెండోది గులాబి రంగుగా ఉన్నది.

వాటిని రాజు బయటికి తీయించినప్పుడు రాజకుమార్తెలు అక్కడే ఉన్నారు.

రాజు వారితో, ''అమ్మాయిలూ, ఈ వజ్రాలు మీకే! ఇవి మీకు అదృష్టం కలిగిస్తాయి. ఏ వజ్రం ఎవరిది అన్న విషయం మీరు విచారించకండి. ఇవాళ సాయంకాలం మీకిద్దరికీ తెల్ల సింపింగిపూలు కూజాల్లో పెట్టి ఇస్తాను. మీరు రోజూ ఆ పూలను గమనిస్తున్నట్టయితే, ఏ వజ్రం ఎవరిదో మీకే తెలిసిపోతుంది,'' అన్నాడు.

ఆ రోజే ఆయన ఆస్థాన ఐంద్రజాలికుడైన మాయాపాలుణ్ణి రహస్యంగా తన అభ్యంతర మందిరానికి పిలిపించి, ''వజ్రాలు వచ్చాయి. ఇక నీ ఇంద్రజాలం ప్రయోగించే సమయం వచ్చింది,'' అన్నాడు.

''అదంతా మీరే సులభంగా చెయ్యవచ్చు గదా, మహారాజా! శ్వేతకు ఇచ్చే తెల్ల సింపింగి పూల పాత్రలో కొంచెం ఎర్రసిరా కలిపి, పూల కాడలు అందులో మునిగేటట్టు అమర్చటమే గదా! క్రమంగా పూల రెక్కలు వాటంతట అవే గులాబిరంగుకు మారతాయి. ఇదంతా రెండు రోజులకు ముందే మీకు వివరంగా చెప్పేశానుగా?'' అన్నాడు మాయాపాలుడు.

''చెప్పావనుకో, అయినా అది నీ చేతిమీదుగా జరిగితేనే బాగుంటుంది గదా!'' అన్నాడు రాజు. ఇద్దరూ నవ్వుకున్నారు.

ఆ రాత్రి శ్వేతకూ, కృష్ణకూ రెండు గుత్తుల తెల్లసింపింగిపూలు పాత్రలతో సహా అందాయి. పాత్రల మీద ఇద్దరి పేర్లూ స్పష్టంగా రాసి ఉన్నాయి. వాళ్ళు ఆ పాత్రలను తమ తమ గదులలో ఉంచుకుని, పూలను శ్రద్ధగా గమనిస్తూ వచ్చారు. కృష్ణకు ఇచ్చిన పూలు మొదట ఉన్నట్టే తెల్లగా ఉండిపోయాయి గాని, శ్వేతకిచ్చిన పూలు మర్నాటికే రంగు మారనారంభించాయి.

ఈ సంగతి తెలియగానే బోపిదేముడు తన కుమార్తెల వద్దకు వెళ్ళి, ''అమ్మాయిలూ, ఏ వజ్రం ఎవరిదో ఇప్పుడు మీకు తెలిసింది గద?'' అంటూ పళ్ళెంలో ఉన్న వజ్రాలు చూపాడు. శ్వేత, గులాబీ వజ్రాన్ని తీసుకున్నది. కృష్ణ, తెల్ల వజ్రాన్ని తీసుకున్నది.

మాయాపాలుడి మాటా? ఎంతో గడ్డు సమస్యను తేలిగ్గా పరిష్కరించినందుకు అతనికి బోపిదేముడి నుంచి మంచి బహుమానమే లభించింది.



చిత్రాలు: గాంధి అయ్య

8


అజేయుడు గరుడుడు!




వజ్రపురి ప్రధాన మంత్రి పుష్పరాజు కొండగుహలోని నరేంద్రదేవుణ్ణీ, రవీంద్రదేవుణ్ణీ కలుసుకుని సాయమందించగలనని మాట ఇచ్చాడు. అక్కడ చంద్రపురిలో రాజు విక్రమసింహుడు, నరేంద్రదేవుడికి తాను ఎలా రుణపడి ఉన్నదీ మహేంద్రవర్మకు తెలియచెప్పాడు.














మరి ఆ మాట నువ్వు నాకు ముందే ఎందుకు చెప్పలేదు?
అప్పుడు నాకా సంగతి తెలియదు ప్రభూ! దీని గురించి ఆదిత్యుడికి చెప్పమన్నారా?


వద్దు. అతడి దృష్టిని మరోవైపుకు మళ్ళించడం భావ్యంకాదు. రాజు, అతని పరివారం వెళ్ళేప్పుడు ఒక కంట కనిపెట్టి ఉండమని మన భటులను హెచ్చరించు.
చిత్తం ప్రభూ, అలాగే చేస్తాను.


అక్కడ కొండ గుహల నుంచి రవీంద్రదేవుడు, పుష్పరాజు వెలుపలికిరాగానే 'ఆగండి!' అన్న కంఠస్వరం వినిపించింది.


వాళ్ళు వెనక్కు తిరిగి చూశారు. భూతవైద్యుడు, ఒక కోయస్త్రీ కనిపించారు.
నువ్వు ఇక్కడే ఉండు. నేను వెళ్ళి వారితో మాట్లాడివస్తాను.
అలాగే!


గుహాలయంలో ఒక వింత సంఘటన జరిగింది. పౌర్ణమి రోజు కావడంతో భక్తులు వచ్చారు...


ఆమె రెండు గద్దపిల్లలను అగ్నికుండంలోకి విసిరి వేసింది.


...మంటలు పైకెగసినప్పుడు, మన గురువు నాగబంధు కంఠస్వరం వినిపించింది!


ఆదిత్యుడి వివాహం జరగకూడదు! అది నా పథకాలకు అవరోధం కాగలదు!

నా శక్తులు నరేంద్రదేవుడు పొందడానికి ఈ వివాహం అవరోధం కలిగిస్తుంది. అతనికి కాళ్ళుచేతులు మళ్ళీ వచ్చేంత వరకు ఈ వివాహం జరగకూడదు. ఆ తరవాత అతడు చంద్రపురికి వెళ్ళవచ్చు.


ఈ స్త్రీకి అద్భుత శక్తులు ఉన్నాయి. ఆమె నా లక్ష్యాన్ని నెరవేర్చగలదు. ఆమెను చంద్రపురికి తీసుకువెళ్ళండి!


ఇప్పుడు నేనేం చేయాలో చెప్పు. నాకు నీ సలహా కావాలి.
నువ్వు చంద్రపురికి వెళ్ళకూడదు. అయితే, మన మిత్రుడు వెళ్ళవచ్చు. అతన్ని ఎవరూ అనుమానించరు.


మిత్రమా!
నీ తండ్రి కోసం, నన్ను నీకు సాయం చేయనివ్వు!



నేను పట్టు సాధించాక, చంద్రపురిని కలుసుకోవడానికి నీ తండ్రికి సాయపడగలను!
విచారించకు, మిత్రమా!


మరొక గుర్రం మీద, ఆమె నావెంట రావాలి. మనం కలుసుకున్న విషయం మా రాజుగారికి తెలియజేస్తాను.


రా, మనం వెళ్ళి ఈ అనూహ్య శుభ పరిణామం గురించి మీ తండ్రికి తెలియజేద్దాం. ఆయన సంతోషించగలడు.


చంద్రపురిలో...
నేను వజ్రపురి ప్రధానమంత్రిని. వివాహాన్నీ, పట్టాభిషేక మహోత్సవాన్నీ తిలకించడానికి మా ప్రభువులు ఇక్కడికి విచ్చేశారు. ఈమె మహారాణిగారి పరిచారిక.


చంద్రపురికి స్వాగతం! మీరిద్దరూ లోపలికి వెళ్ళవచ్చు. మీ గుర్రాలను మేము చూసుకుంటాం.


నేను నిన్ను ఇక్కడికి వెంటబెట్టుకు వచ్చినట్టు ఎవరికీ తెలియకూడదు. సుమా! జాగ్రత్తగా వెళ్ళిరా.


నన్ను, వజ్రపురి మహారాజు విశ్రమించబోయే చోటుకు తీసుకువెళ్ళండి. దయచేసి ఆయన విడిది చేసిన చోటు చూపగలరా?
అలాగే, ప్రభూ!


దయచేసి ఇలా రండి.

-(ఇంకావుంది)

తార్నితార్‌సంత–పండుగ



గుజరాత పింపు గలలో తార్నితార్ సింత వు ఖ్యాపై్వనది. వూ ఢు రోజుల పాటు జరిగే ఈ సింత వూ వూ లు గా ఆగష్టు–సేప్టేంబర్ వూ సాలలో వస్తుంది. రాజకోట సిపీ పింలోని తార్నితార్ అక్కడి త్రినేత్రేశ్వర ఆలయూ నికి ప్రిసీద్ధి గాంచింది. బ్రహ్మదేమఘ పిరవు శివుణ్ణి వెయ్యి పుష్పాలతో అర్చించాలన్ర కుని సింకల్పించి పై జ ప్రారంభించాడట. తీరా పై జ పై ర్తయ్యే సివు యూ నికి ఒక పిష్పిం తగ్గడంతో బ్రహ్మ తన 'నేత్రకవు లాన్ని' సివు ర్పించాఢు. శివుఢు దాన్ని ప్రెతితో తన వూ డవనేత్రంగా స్వెకరించాడట. అలా శివుఢు వు క్కంటి అయ్యా్యడనీ, బ్రహ్మ పై జించిన దివ్య స్థిలంలో తార్నితార్ త్రినేత్రేశ్వర ఆలయ్యం వెలసీందనీ చెబు తార్ర.

పాండవ వు ధ్యవు ఢు అర్జున ఢు వు త్స్య యు ంత్రాన్ని ఛేదించి, ద్రౌపిదిని చేపిట్టిన స్థిలం కూడా ఇదని చెబుతారు. ఆ సందర్భాన్ని పిురస్కరించు కుని ఆలయ్యంలో ఇదే సివు య్యంలో ప్రిత్యేక ఉత్సవం కూడా జర్ర పిుతార్ర. ఈ ఉత్సవ సివు య్యంలో, పౌర్ణవి నాఢు ఆలయ్యంలోని కొలన్ర లో స్నానం చేయ్య డం గంగా నదిలో స్నానం చేసీనంత పివిత్రతను సివు కూర్ర స్తుందని భక్తుల్ర విశ్వసీస్తార్ర. అంఢు వల్ల ఆరోజు యూ త్రీకుల రద్దీ ఎక్కువగా ఉంట్రు ంది. ఈ ఉత్సవసిందర్భంగా వందలాది వు ంది స్త్రీలు పాల్గొని వ త్తాకారంలో ప్రిదర్శించే 'రసిదా' అనే వు నోహిర జానపిద న త్యాలు అందరినీ అలరిస్తాయి.

సింత మైదానంలో అందమైన అద్దాలతో అలంకరించబడిన 'తార్నితార్ ఛత్రీయి' అనే గొఢు గు లన్ర ఈ ఉత్సవ ప్రిత్యేక ఆకర్షణగా చెప్పవచ్చు. ఈ గొఢు గు ల కింద వివాహానికి సీద్ధంగా ఉన్న బ్రహ్మచార్ర లు కూర్చుని ఉంటార్ర. అవివాహితలైన స్త్రీలను ఆకర్షిస్తార్ర. దీనిని చూ స్తుంటే వు నకు ఒకనాటి 'స్వయు ంవరం' ఆచారం గు ర్తుకు వస్తుంది.

గు జరాత, జానపద ఉత్సవ సంప్రదాయాలకు తార్నితార్ సంత మచ్చుతునక అని చెప్పవచ్చు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :



3,000 సంవత్సరాల నాటి జీవితం

క్రీ.పూ . 900-300 మధ్య మెక్సికన్ ప్రాంతంలో వెలసిన ఓల్మెక్ నాగరికత చాలా అభివృద్ధి చెందినది. ముఖ్యంగా వారి శిల్పాలు చరిత్రకారులకూ, పురాతత్వ పరిశోధకులకూ ఆశ్చర్యం కలిగిస్తున్నాయి . వాళ్ళు దాదాపు 44 టన్నుల బరువుగల పెద్దపెద్ద తలలను చెక్కారు. బహుశా అవి ఆనాడు ప్రాచుర్యం పొందిన క్రీడాకారుల తలలైఉండవచ్చని భావిస్తున్నారు. ఆ తలలకు ఈనాడు అమెరికన్ ఫుట్‌బాల్ క్రీడాకారులు ఉపయోగిస్తున్న హెల్మెట్లు లాంటివి ఉన్నాయి . ఆనాడు ఓల్మెక్స్ ఆడిన జాతీయ బంతి ఆట ఆడేప్పుడు తలకు గాయం తగలకుండా దీనిని ఉపయోగించారు. ఈ ప్రాచీన క్రీడలో హెల్మెట్ కన్నా, ఆసక్తికరమైనది వాళ్ళు ఉపయోగించిన రబ్బరు బంతి. 'హీవా' చెట్టు నుంచి తీసిన రబ్బరుతో తయారు చేసిన చాలా పెద్ద బంతి ఇది. ఉత్తరోత్తరా ఈ రబ్బరు వస్తువుల తయారీకీ, విరిగిన ఎముకలకు శస్త్రచికిత్స చేసి కట్లు వేయడానికీ ఉపయోగించేవారు.

ప్రాచీన ఓల్మెక్స్ రబ్బరు తయారు చేసిన పద్ధతినే కాకుండా, దానిని రకరకాలుగా ఉపయోగించడం- ఈనాటి శాస్త్రవేత్తలకు ఆశ్చర్యం కలిగిస్తున్నది.

మన పరిసరాలు

అద్భుతమైన చేప




ప్రపంచవ్యాప్తంగా ఉష్ణ మండలాలు , ఉపఉష్ణ మండలాలు , సమ శీతోష్ణ ప్రదేశ జలాలలో నివసించే 'లయన్‌ఫిష్' ఇటీవల అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది. ఈ చేపల రెక్కలలో ఉండే ఒక విధమైన విషాన్ని ప్రత్యేక ఔషధానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించే అవకాశం ఉండడమే దీనికి కారణం.

ఈ చేప శరీరం మూడు వైపుల రకరకాల రెక్కలు ఉన్నాయి. వెన్నెముకరెక్కలలో విషగ్రంథులున్నాయి. అందువల్లనే వీటిచేత గాయపడినట్లయితే, వాంతులు వస్తాయి . ఒక్కొక్కసారి ప్రాణాపాయం కూడా వాటిల్లుతుంది. ఈ విషం మీద శాస్త్రవేత్తలు ప్రస్తుతం విస్తృతంగా పరిశోధనలు జరుపుతున్నారు .

ప్రత్యేక ఔషధ విలువలు కలిగి ఉండడమే కాకుండా, అక్వేరియంలలో అలంకారం కోసం పెంచే చేపలుగా కూడా ఉపయోగపడడం వల్ల వీటికి మంచి గిరాకీ ఉంది.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?



నక్షత్రాల ఆయువు!

మిణుకు మిణుకుమని మెరిసే అనంతకోటి నక్షత్రాల సమూహం వల్లనే, రాత్రి ఆకాశానికి అద్భుతమైన సౌందర్యం సమకూరుతున్నదన్న సంగతి మనకందరికీ తెలిసినదే. నిజానికి ఆ నక్షత్రాలు ఎంతో ప్రకాశవంతమైనవి. దూరం కారణంగా మిణుకు మిణుకుమంటూ కనిపిస్తున్నాయి.

అయితే, మనుషులకు లాగే ఈ నక్షత్రాలకూ ఓ రోజు మరణం వాటిల్లుతుంది!

ఒక నక్షత్రం ఆయుఃప్రమాణాన్ని రెండు విషయాలు నిర్ణయిస్తాయి. మొదటిది దాని ప్రకాశం; రెండవది దాని బరువు. ఎంత ప్రకాశం ఎక్కువగా ఉంటే అంత ఆయువు తక్కువ. ఎందుకంటే ప్రకాశానికి సమంగా దాని మండే శక్తి ఖర్చవుతుంది. అదే విధంగా బరువు ఎక్కువగా ఉంటే దాని ఆయుఃకాలం తక్కువగా ఉంటుంది. 'బరువు తక్కువ'గా ఉన్న నక్షత్రం దాదాపు 50 లక్షల సంవత్సరాలు సజీవంగా ఉంటుందని ఓ అంచనా!

మన దేశం క్విజ్

సెప్టెంబర్‌తో మనదేశంలో పండుగల రాక ప్రారంభమవుతుంది.
ఇప్పుడు కొన్ని పండుగలను గురించి తెలుసుకుందాం.




1. రాజస్థానలో చాలా ప్రసిద్ధమైన పండుగ ఏది?
2. గుజరాత జునాగఢ్ సమీపంలోని గిర్నార్‌లో ఏ పండుగను జరుపుకుంటారు? దాని ప్రాముఖ్యత ఏమిటి?
3. ఎవరి జన్మదినాన్ని కార్తీక పౌర్ణమిగా జరుపుకుంటారు?
4. పన్నెండేళ్ళకోసారి మహాకుంభమేళా జరిగే నాలుగు ప్రదేశాలు ఏవి?
5. పశ్చిమ బెంగాలలో జనవరిలో జరుపుకునే పండుగ పేరేమిటి?

(సమాధానాలు 66 పేజీలో)




ఫోటో వ్యాఖ్యల పోటీ



KALANIKETAN BALU

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయ గలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



MAHANTESH C. MORABAD

వ్యాఖ్యలను కాంపిటీషన పోస్టుకార్డు పైన రాసి ఈనెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు నవంబర్ 2006 సంచికలో ప్రచురిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.
ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స ఆఫెసర్స కాలనీ, ఈకాట్టుతాంగల, చెన్నయ్ - 600 097.

అభినందనలు

జూలై నెల పోటీ ఫలితాలు

ఎం. బాలాజీసింగ్
ఇం. నం. 8-3-228/642
రహమత నగర్
హైదరాబాద్ - 500 045

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో : కళాత్మక వ్యాపారం!
రెండవ ఫొటో : జీవనోపాధికి సోపానం!



సమాధానాలు :

1. తీజ.
2. అర్జునుడు తపస్సు పై ర్తి చేసిన సందర్భంగా కృష్ణుడు అభినందించిన సందర్భాన్ని పురస్కరించుకుని జరుపు భావనాథ్ ఉత్సవం.
3. గురునానక్.
4. హరిద్వార్, ఉజ్జయిని, ప్రయాగ, నాశిక్.
5. గంగాసాగర్ మేళా.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

BEST GIFT FOR YOUR DEAR AND NEAR ONES

THREE EXCITING BOOKS FROM
TWO RENOWNED WRITERS FOR CHILDREN

MANOJ DAS AND RUSKIN BOND

Single copy : Rs 50 each : A set of three for only Rs 125








Also four books of

LEGENDS AND PARABLES OF INDIA

from CHANDAMAMA

Single copy Rs 50 each
A set of four for only Rs 175





INDIA IS A LAND OF STORIES, RICH IN LEGENDS, PARABLES AND MYTHS

Chandamama **has enriched many generations of young minds with these stories. The spiritual subtext and moral lessons in these delightful stories continue to fascinate and mould young Indian minds.**

Popular Prakashan **has co-published these stories to educate, entertain and inspire the growing generation.**

CHANDAMAMA   Popular Prakashan

FOR FURTHER ENQUIRIES CONTACT :
CHANDAMAMA INDIA LTD., 82, DEFENCE OFFICERS COLONY,
CHENNAI - 600 097.

CHANDAMAMA (Telugu) september 2006
Regd. with Registrar of Newspaper for India No. 1114/57. Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08



"Maha Lacto...
Maha Fun...
Maha Prizes"

Conditions Apply*



Watch the Nutrine Maha Lacto TV Commercial on your favourite channels....Write the missing words in the following jingle...

And

WIN EXCITING MAHA PRIZES...

Jingle :
1..2...3...
1..2..3..
Full of Cream Full of Malt Full of Milk
Yeah!...
1..2..3..
1..2..3..
Baseline :
VO : ....
The Best Lacto in Town

Cut this and send your entries

Send your entries to :

NUTRINE CONFECTIONERY COMPANY PVT.LTD.,
2-1235, B.V.REDDY COLONY, CHITTOOR - 517 001
(A.P) nutrinesales@vsnl.net

nutrine
MAHA
LACTO

THE BEST LACTO IN TOWN

This product is also available without this offer.



India's largest selling sweets and toffees.